Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

10285

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ కార్తీక బ॥ ౧౧ (౨౧-౨-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౫౬

★ వ్యక్తి సత్యాగ్రహంలో క్రొత్తమార్పు ★

★ గ్రీకుల విజయపరంపరలు ★

వ్యక్తి సత్యాగ్రహములో పద్ధతి మార్పుచేట

కాంగ్రెసు సంఘములకు గాంధి మహాత్ముని ఆదేశములు

మంత్రుల అరెస్టులు, శిక్షలు

వ్యక్తి సత్యాగ్రహము అంతకంతకు వ్యాప్తి జెందుచున్నది- ఇవుడు గాంధి మహాత్ముడు కాంగ్రెసు సంఘములకు పంపిన ఒక ఆదేశములో ఇకమీద యుద్ధ ప్రతికూలమైన కేకలువేసి సత్యాగ్రహము చేయవలసినదేగాని ఉపన్యాసములు చేయరాదని కోరినారు.

కార్యక్రమాలు, అరెస్టులు, శిక్షలు

పూర్వము మదరాసు రాష్ట్రానికి కాంగ్రెసు మంత్రివర్గమున్నపుడు ఆరోగ్యశాఖ మంత్రియైన డాక్టర్ టి. యస్. యస్. రాజన్‌గారు గాంధి మహాత్ముని అనుమతితో సత్యాగ్రహము చేసినారు. వారుచేసినపని ఏమనగా ప్రభుత్వమువారి యుద్ధప్రయత్నాలలో తోడ్పడవలదని తిరుచునాపల్లిజిల్లా యుద్ధసంఘసభ్యులకు లేఖలువ్రాసి, స్వయముగా వారలకు లేఖల నందజేసినారు. దానిపై వారు నవంబరు ౧౫వ తేదిన సాయంకాలము ౬గంటలకు భారతదేశరక్షణ నియమాలలో ౧౨౮వ నియమముక్రింద వారియింటివద్ద తిరుచునాపల్లిజిల్లా పోలీసు సూపరింటెండెంటు అగు ఏ. సి. మార్టిన్‌గారిచే అరెస్టు చేయబడి ఆ జిల్లా సెంట్రల్ జైలుకు తీసికొనిపోబడి అచట వుంచబడిరి.

మధ్యరాష్ట్రములోను బరారులోను కలిసి మొత్తము ౫౦౦మంది సత్యాగ్రహముచేయుటకు అనుమతించవలసినదని గాంధిమహాత్ముడు కోరబడినాడు.

సంయుక్త రాష్ట్రంలో శాసనసభ సభ్యులు అఖిలభారత కాంగ్రెసుపరివర్తు సభ్యులు కలిసి ౧౨౫మంది సత్యాగ్రహము చేయుటకై గాంధి మహాత్ముని అనుమతి కోరుచున్నది. వీరలు అతేనీమంది ఒక్కొక్కజట్టుగా తమతమ జిల్లాలలో సత్యాగ్రహము చేయగలరు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు కర్నూలుజిల్లాలో శాసనసభ్యులగు యన్. నాగప్ప, జి. వెంకటరెడ్డి, పి. వెంకటరెడ్డి, యన్. శంకరరెడ్డిగార్లకును, అఖిలభారత కాంగ్రెసుపరివర్తుసభ్యులగు నివర్తి వెంకటసుబ్బయ్య, పిడతల రంగారెడ్డిగార్లకును సత్యాగ్రహము చేయుటకను మతినిచ్చినట్లును, వీరలు ముందుగా జిల్లా మేజిస్ట్రేటుకు తెలిపి, నవంబరు ౨౫వ తేది మొదలు డిసెంబరు౧౫వ తేదిలోగా సత్యాగ్రహము చేయగలరనియు తెలియుచున్నది.

బొంబాయిలో నవంబరు౧౭వ తేదిని బి. జి. ఖేరు (పూర్వపు బొంబాయి కాంగ్రెసు మంత్రివర్గప్రధాని)గారు సత్యాగ్రహముచేసి అరెస్టుచేయబడినారు. వారిని అన్నివిధాల మర్యాదగా చూడవలసినదని బొంబాయి గవర్నరు ఒంగ్రా పోలీసు సూపరింటెండెంటునకు లేఖలువ్రాసినారు. ఖేరుగారు, వాంస్టైకరుగారు థాణా జైలులలో నుంచబడియున్నారు.

మదరాసు అసెంబ్లీ డిప్యూటీస్పీకరగు శ్రీమతి అరుంట రుక్మిణమ్మగారు మదరాసురాష్ట్ర యుద్ధసంఘసభ్యులకు ప్రభుత్వయుద్ధ ప్రయత్నములలో పాల్గొనుటమానవలెనని లేఖలువ్రాసినను గాను నవంబరు౨౧వ తేది ఉదయము తమయింటివద్దనే అరెస్టు చేయబడినారు.

అకోలా మొదటితరగతి మేజిస్ట్రేటుగారు నవంబరు౧౮వ తేది ఉదయము బ్రిజ్‌లాల్ బియానిగారికి రెండునేరములకై ఒక్కొక్కదానికొక్కటిగాను ఒకసంవత్సరము కఠిన కారాగారవాసము విధించినారు. రెండుశిక్షలను ఏకకాలమందే అనుభవించవలెనని చెప్పినారు.

భారతదేశపు సెక్రెటరీఆఫ్‌స్టేట్ అగు యల్. యస్. అమెరీగారు ౧౯నవంబరు౨౦వ తేదిన బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో భారతదేశమునుగూర్చి ముచ్చటించిరి. పూర్వపుమహా సంగ్రామములో భారతదేశమునుండి ౧౧లక్షలసైనికులు వేర్వేరు యుద్ధరంగాలలో పోరాడిరనిరి, తగినంత ఆయుధసామగ్రి ఉన్నచో ఈసారికూడ అంతమందిరాగలరని చెప్పిరి. ఇప్పుడు ౨౫౦౦౦ మంది పోరాడుటకువచ్చెదమని అడిగిరి గాని వారలను ప్రస్తుతమునకు వినియోగించుకొనక నిలిపియుంచినామనిరి. భారతీయ వైమానికదళంలో ౩౦౦మంది కావలెనని కోరగా ౧౮౦౦౦ మంది వాలంటీరులుగ నుండుటకు దరఖాస్తు లంపినారు.

భారతదేశంలో శాంతిసమయంలో ౧౬౦౦౦౦ మంది సైనికులు, ౫౦౦౦౦మంది బ్రిటిషు అధికారులునుందురు. సైనికవిద్యలో అన్నిభాగములను, క్రొత్తఆయుధముల ప్రయోగమును నేర్పుటకు బళ్ళు ఈదేశములో స్థాపించబడినవి. ఆ యుద్ధాలబండ్లు ౫౦౦౦నుండి ౭౫౦౦౦కు హెచ్చినవి; ముందు ఇవిరెండింతలుకాగలవు. ఈ సేనలో ౬౦౦౦౦కూడి ఇప్పటికే భారతదేశంవెలుపల పనిలో ఉన్నారు

యుద్ధానికి గావలసిన వస్తువులను భారతదేశము తనఅవసరాలు పోగా బయటికి పంపగలరు ఇప్పుడు ౭౦౦౦౦౦ కంబళ్ళు, ౧౦౦౦౦౦౦౦౦౦ ఇసుకబస్తాలను, పదిలక్షలబూట్లజతలను. ౩౦౦౦౦ గుడారాలను భారతదేశం ఎగుమతిచేసినది.

రాజకీయ సంస్కరణములను గూర్చి అమెరీ

గారు చెప్పుచు, బ్రిటిషు శ్వేతపత్రంలో ఇస్తామని చెప్పినదాని మనఃపూర్తిగా చెప్పలేదనిరి. తాత్కాలికమనికూడా దానిని ఉద్దేశించలేదనిరి. రేపే భారతదేశస్వాతంత్ర్యాన్ని ప్రకటించినా, ఆదేశానికికావలసిన సేనలేకున్నా, సమానదళంలేకున్నా ఆదేశము అనేకసంవత్సరాలు బ్రిటనుపై ఆధారపడవలసి యుండునని అమెరీగారు చెప్పిరి. బ్రిటిషువారు ఇస్తామనినదానిని కాంగ్రెసు నిరాకరించినందుకు అమెరీగారు విచారము తెలిపి, ఇప్పటికైనా నాయకులు రాజకీయ సమస్య పరిష్కారానికి యత్నించుచో బ్రిటను తోడ్పడగలదనిరి.

అమెరీగారి ప్రకటనపై అంతట చర్చ జరిగెను. వింటర్టన్‌గారుపన్యసించుచు బ్రిటిషు సామ్రాజ్యంలో చేరిన ఇండియా, బర్మా, కాలనీలు, క్రౌన్‌కాలనీలు- వీటి సహజసంపదను రెండుమూడేండ్లలో వృద్ధిచేసి సరిగా వినియోగించినచో, బ్రిటను అమెరికా, రష్యాలకు సేనల విషయంలో సమానము కాజాలకపోవుననిరి. ఈ యుద్ధంలో బ్రిటనుఓడితే ఇండియా బర్మాలు స్వతంత్రరాజ్యాలలో చేరికొకదానికి బానిసలైయుండగలవనిరి. అగ్నేన్‌గారుపన్యసించుచు పండిత నెహ్రూగారిపై క్రూరమైనశిక్షవిధించుటవల్ల చాలాచెరుపు చేయబడినదనిరి. కేరీగారుపన్యసించుచు ఇండియా బ్రిటనుపక్షమునవున్నచో జయము నిశ్చయమనిరి. ప్రాశ్చ్యంచమందు ఆర్థిక నాయకత్వము జపానుది గాక ఇండియాది అనియు, ఆ నాయకత్వము భారతదేశానికిచ్చుటకు ప్రస్తుత యుద్ధము ఉపకరించగలదనియు చెప్పిరి, గోర్డన్ మెక్డొనల్డుగారు భారతదేశము బ్రిటను యొక్క కష్టకాలమునుచూచుకొని బ్రిటనుకష్టముకాని దేనినో సాధించగోరుచున్నదను అనుమానాన్ని అమెరీగారు వదలవలెననిరి. భారతదేశాశయమును సంతృప్తిపరచుటకై గౌరవనీయ స్థానమును నిచ్చుచో భారతదేశమునుండి యుద్ధానికెంతో మంచిసహాయము కోరకగలదనిరి. గ్రాహంవైట్‌గారు ప్రభుత్వప్రకటన అభిమానులకు తలచరాదనియు, ఇపుడు ప్రపంచమంతయు యుద్ధజ్వాలలు వ్యాపించియుండ భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యాన్ని యిచ్చేమాట ఆలకించరాదనియు, దేశాన్ని ముస్లింహిందూ భాగాలుగా విభజించవలెనని కోరికకూడతగదనియు, అమెరీగారు భారతదేశానికి చేపట్టు మంచిదనియు చెప్పిరి.

స్విట్జర్లెండులో నాజీపార్టీ రద్దు

స్విట్జర్లెండులో నాజీపార్టీ పద్ధతిపై ఏర్పడిన యుండిన జాతీయోద్యమమనునది ప్రజాస్వామికవ్యవస్థను కూలద్రోయ నుద్దేశించియుండెను. స్విట్జర్లెండు ఫెడరల్ కౌన్సిలువారు ఆయుద్యమమును రద్దుచేయుచు ఒకఆజ్ఞ గావించినారు.

గాంధీమహాత్ముడు

[రెండుభాగములు]

రాజకీయముగను, సాంఘికముగను, ఆర్థికముగను అధోగతిపాలై సానిసలుగ జీవించుచు, అధర్మములపాలై, ఆత్మవిశ్వాసమును గోల్పోయి, స్వయంశక్తి విడనాడి అనాథలైన భారతీయుల నుద్ధరించుటకై,

"ఎప్పుడెప్పుడధర్మము వృద్ధిజెందునో దానినిబోకార్చుటకై జన్మించుదు"నని శ్రీకృష్ణుడు వక్కాణించినటుల

మహాత్మా గాంధీ అవతరించెనని సాదృశ్యములుకానరిశోధించి నిరూపించి వ్రాయబడిన అద్వితీయమైన గ్రంథము

శ్రీ. డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అమూల్యమైన "పీఠిక" గలదు.

వెల ౧-౨ అణాలు.

దేశోద్ధారక గ్రంథమాల, శికింద్రాబాదు

కొరిట్జాలో గ్రీకుల ప్రవేశము

ఇటాలీయసేనలు పారిపోయినవి

జర్మను సేనలు గ్రీసుపైబడునా?

ఇటలీ గ్రీసులయుద్ధమునుగురించి నవంబరు ౧౯వ తేదినుండి ౨౧వ తేదివరకువచ్చినవార్తలు చూచినచో ఇప్పటికిని ఇటలీవారి సేనలకే పరాజయముగాయున్నట్లు కనిపించగలదు. నవంబరు ౨౧వ తేదినాడు ఉదయము గ్రీసుసేనలలో పదాతిసైనికదళములలో మొదటిది కొరిట్జాప్రవేశముచేసినది. ఇటాలీయులు కొరిట్జాను వదలి పోయినారు. గ్రీసుసేనలు పమయమును చిత్తపట్టణములో ప్రవేశించుటకై వేచియున్నవి. ఇప్పుడు గ్రీసుసేనాముఖము కొరిట్జాయొక్క తూర్పుపరిసరములలో చేరియున్నది. సేనలోని ప్రధానభాగము కొరిట్జాకు పడమటనున్న మొరావాకొండయొక్క తూర్పు దర్యాలపైనున్నది. అక్కడే అనేనాభాగము దిగివచ్చువరకు సేనాముఖము కొరిట్జాపరిసరములలోనే నిలచి సరియైనసమయానికై వేచియుండును. గ్రీకుసేనలు కొరిట్జానుండి దక్షిణపువైపుగా ఎర్సెకావు మొపుభాటును కొట్టివేసినవి ఇటాలీయసేనలు పోగ్రదెనుజ్ గోర్జి సంరక్షణార్థానికి మరలిపోవుచున్నవి, అట్లు పారిపోవుచున్న శత్రుసేనలపై గ్రీకులవిమానాలనుండి బాంబులువేయబడుచున్నవి ఆర్జిరోకాస్ట్రోవిమానాశ్రయమునిపైకూడ గ్రీసుసేనలు బాంబులువేసినవి గ్రీసుసేనలు కొరిట్జానేగాక ఆర్జిరోకాస్ట్రోపైకూడ ముట్టడివేసేటట్లుయున్నవి అట్లుచేయబడినచో ఆర్జిరోకాస్ట్రోనుండి ఇటాలీయసేనాకేంద్రమునకును టెపెలినాకును సంబంధము తెగిపోయి, యపైరస్‌రంగములోపనున్న ప్రతీరముపైనుండు ఇటాలీయసేనలకు చిక్కుస్థితి ఏర్పడగలదు, ఈచిక్కును తప్పించుకొనుటకేయపైరస్‌రంగములోని ఇటాలీయసేనలు ఉత్తరముఖముగా పారిపోవుచున్నవి. గ్రీసుసేనలు ఈరంగములో ఉత్తరముపైపు నడచుచున్నవి

పోగ్రాడెజ్ అనునది కొరిట్జాకుసరిగా ఉత్తరమున ౧౫ మైళ్ళదూరమున ఓక్రిడా సరస్సుగట్టున నున్నపట్టణము గ్రీకులు ఇక్కడికి మరికొన్ని సేనలను సహాయార్థముపంపుచున్నారు

కొరిట్జాను ఈశాన్యమున స్లోవనాకు పోవు రోడ్డుపైనున్న బిక్లిస్టాను తిరిగి గ్రీకులనుండి పట్టుకొనుటకైవచ్చిన ఇటాలియనసేనలు గ్రీసుసేనలు వెనుకకు తరిమివేసినవి

కొరిట్జాను పట్టుకొనుటకై చేసినయుద్ధములో గ్రీకులకు శత్రుసేనలు మరఫిరంగుల నేకములను రెండువందలలారీలను, ఇంకను సామగ్రియు, సైనికులను పట్టుకొనెను

విమానాలదాడులు

నవంబరు ౧౯వ తేదినుండి ౨౧వ తేదివరకు సెలోనికీపై గ్రీసువిమానాలు, టోబ్రక్, బార్డియా, సోలంలపై బ్రిటిషువిమానాలును దాడిచేసి బాంబులనువేసినవి, నవంబరు ౧౯ తేదిన దాడిలో బ్రిటిషువిమానాలు గ్రీసుపైకివచ్చిన ఇటాలీయవిమానాలలో ఏడింటిని గ్రిందకికూల్చినవి- గ్రీసువారల విమానాలు నష్టపడలేదు ఇటాలీయులు ఈజియన్‌సముద్రములో సామాస్‌దీవిపై రెండుసార్లు, ఫొంగలను విమానాలనుండియు, జలాంతర్గామినౌకలనుండియు వేసినవి కాని గ్రీకులకు నష్టమేమియు లేదని ప్రకటింపబడినది.

ఈసారి తెలిసినవార్తలలో ఒక విశేషమేమనగా, ఆయుమడవిలల జర్మనుసేనలు బల్గేరియా మీదుగా గ్రీసుపైకిపోవుటకు బల్గేరియావారు అంగీకరించినట్లును యుగోస్లావియా ప్రభుత్వమువారు ఇటలీ నాయకత్వమునకు యుగోస్లావియా అంగీకరించినట్లు రెండుమూడురోజులలోగా జర్మనుసేనలు బల్గేరియానుండి గ్రీసుపై బడవచ్చుననియు

నవంబరు ౧౯ తేదిన ఒకవార్తవచ్చినది-కాని ౨౧వ తేదివరకు మాడగా గ్రీసుపైకి జర్మనుసేనలు వచ్చినసంగతి తెలియలేదు.

౨౨వ తేదీనాటివార్త

౨౨వ తేదినాటివార్తలలో కొరిట్జావద్ద ఇటాలియసేనలు పారిపోవుచున్నపుడు మార్గమధ్యమున వచ్చినగ్రామాలను, పట్టణాలను కసితో మసిచేయుచుపోవుచున్నవి.

ఆర్జిరోకాస్ట్రోన్ ప్రాంతములో గొమెనిట్సాను ఇటాలీయులు వదలిపోయినారు పోవునపుడు భాగానోపెడిచేసి, ముఖ్యులైనజనులను ఖైదుచేసికొని, మిగతపట్టణాన్ని తగులబెట్టినారు.

పోగ్రాడెజ్ పట్టణాన్నికూడా గ్రీకుసేనలుపట్టుకొని యిక్కను ముందుకుదాటిపోయినవి. ఈ ప్రాంతమందలి, అనగా కొరిట్జానుండి ఫ్లోరినాకు పోవురోడ్డుపైనున్న ఇటాలీయసేనలు అనేకులు యుగోస్లావియా అధికారులకు లొంగిపోయినవి ఇప్పుడు గ్రీసుసేనలు ఆర్జిరోకాస్ట్రోవైపు నడచిపోవుచున్నవి.

౨౩వ తేది వార్తలు

నవంబరు ౨౩వ తేది వార్తలలో గ్రీసుసేనలకు మరికొన్నివిజయాలు కలుగజేసినవి ౨౨వ తేదిన గ్రీసుసేనలు మొరావా, ఐవాన్‌కొండలను తెప్పకలికి పట్టణమును పట్టుకొనినవి యపైరస్‌రంగములో గ్రీసుసేనలు ఫిలియేట్సు అనుపట్టణమును పట్టుకొని ఇటాలీయసేనలను గ్రీసుసరిహద్దులకావలికి పంపివేసినవి

గ్రీసుప్రధాని ఉపన్యాసము

నవంబరు ౨౨వ తేదిన గ్రీసుప్రధాని మెటాక్సస్‌గారు బ్రాడుకాస్టు ఉపన్యాసముచేయుచు గ్రీసుతన స్వాతంత్ర్యమును నిలుపుకొనునంతవరకు ఎంతటిదీర్ఘకాలమైనను పోరాడగలదనియు గ్రీసుపోరాటముచే బాల్కను ప్రాంతపు దేశాలన్నిటికిని లాభముచేకూరగలదనియు చెప్పిరి.

టర్కీ ప్రభుత్వపు చర్య

ఆరుజిల్లాలలో ముట్టడికాలపువ్యవస్థ

టర్కీ ప్రభుత్వమువారు బల్గేరియాకు, గ్రీసుకు ఆనుకొనియున్న తమదేశపు ఆరు జిల్లాలలో సైనికులకును పోలీసులకునుముట్టడికాలపుఅధికారములను (అనగా జనుల రాకపోకలను నిషేధించుటకును, సైనికశాఖకవసరమైన వస్తువులను తీసుకొనుటకును టర్కీరక్షణకు చాలఅవసరమైన ఈప్రాంతమును కాపాడుటకును అధికారములను) యిచ్చినారు- ఇట్లేయూరపుఖండపు ఆగ్నేయభాగాన్ని యుద్ధము వ్యాపించకుండుటకై మరికొన్ని చర్యలు గైకొనగలరని తెలియుచున్నది.

దక్షిణపువైపు జపానుయాత్ర

ఒపానుసేనలు హైనానుద్వీపమును, కామోయాజ్ ఓడరేవును, తాయిలాండునుమీదను ఇండోచైనా నుండి సాధించుటకు సిద్ధముగానున్నదని చెప్పుకొనుచున్నారు మధ్యధరాసముద్రంలో ఇటాలీయసేనలు, బ్రిటనుపై జర్మనీసేనలును మంచివిజయమును సాధించిన ప్రారంభమైనపుడు జపానుసేన యాత్రకై వేచియున్నదట

గోలకొండ గ్రంథాలయము

రాజసూయరహస్యము

కర్త పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు పిఠాపురము (తూర్పు గోదావరిజిల్లా) వెల ౧ రూపాయి. దొరుకుస్థలము గ్రంథకర్తగారివద్ద.

ఈగ్రంథానికి చాలావిలువగలపీఠిక శ్రీ డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి ఎం. ఏ. గారు వ్రాసినారు. అయితే అది ఇంగ్లీషులో ఉన్నది. తెనుగులోకూడవ్రాసియుండిన తెలుగువారికిచూడ ఉపయుక్తంగా ఉండేది. గ్రంథకర్తగారైన పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారిని ఆంధ్రదేశములోని విద్యావంతులందరును ఎరిగియున్నారనుకొందును. ఎరుగనివారు తెలుసుకొనవలసియుండును. వారిదివరలో మహాభారతచరిత్రితమన విమర్శక గ్రంథాన్ని ప్రకటించినారు. అదియపూర్వపరిశోధక గ్రంథరాజము. ఇప్పుడు "రాజసూయరహస్యం"అను గ్రంథాన్ని ప్రకటించినారు: ఇది మహాభారతచరిత్రకు అనుబంధముగాభావింపదగినట్టిది. డాక్టర్ సి.ఆర్. రెడ్డిగారికీ "భావం" "Brain wave" భావతరంగాలు పొడసూపుచుండును. పూర్వంలో నరబలి యుండెననిన్నీ, అశ్వమేధ గోమేధయజ్ఞాలవలెనే నరమేధయజ్ఞాలుండెననియు రెడ్డిగారికి ఊహతట్టింది. దానికితగినట్లుగా శ్రీ పెండ్యాల శాస్త్రిగారును అదేకాలంలో వారినికలుసుకొన్నారు, ఉభయులుదానినిచర్చించినారు— తత్ఫలితంగా శాస్త్రిగారొక ఉద్గ్రంథాన్నే వ్రాసినారు. భారతములో ధర్మరాజుయొక్క రాజసూయయాగంలో శిశుపాలవధ కృష్ణశాల్వులకొట్లాటతో జరిగిన"యుద్ధం"కాదనిన్నీ అదిముందుగాఏర్పాటుచేసియుంచిన నరబలియనిన్నీ శాస్త్రిగారు నిరూపించియున్నారు మహాభారతకాలానికిపూర్వం హరిశ్చంద్రుడిట్టియజ్ఞాన్నే చేయవలసివచ్చిన గాథనుగూడ విపులంగా తెలిపినారు. శునశ్శేపుని కథ రామాయణములోకూడ వ్రాసినారు. అచ్చట విశ్వామిత్రుడుశునశ్శేపుని మేనమామగావర్ణింపబడినాడు. శాస్త్రిగారెందుకోదానినివహించలేదు. ఈగ్రంథములో "మజ్దా"అనుఫార్సీమతములోనుండుపదము "మయ" పదమేయని శాస్త్రిగారనుమానపడినారు. పార్సీవాఙ్మయమును దిట్టమైనపరిశోధనచేసినట్టి జమ్షెద్ మోహ కాస్టర్ గారు దానిని "మఘవా"అనిపేర్కొని అదివేదపుణిగమిప్పుపదమని అభిప్రాయపడినారు. ఫార్సీకనియగు హాఫిజ్ మఘుదా"మ"యను మఘవానాఅని సవిమర్శించినారు.

ఈరాజసూయరహస్యగ్రంథాంతమందు భారతవీరుల చర్చవేదాదులలో లేనందున కథంతయుకల్పితమనువాదము ఖండింపబడినది. మాదృష్టియందును భారతకథసత్యమైనదే. శాంతిపర్వము అరణ్యపర్వభాగమును, యుద్ధవర్ణనలను పెంచివ్రాసినారని తోచుచున్నది. వేదాలలో భారతవీరులచర్చకలదని స్వర్గీయమహాముని కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు నిరూపించియుండిరి ఆచర్చ ఆంధ్రపత్రికలోను గోలకొండపత్రికలోను కొన్నియేండ్లక్రిందట ముద్రింపబడియుండెను.

ఈరాజసూయరహస్యమను గ్రంథము ఆంధ్రపరిశోధక గ్రంథాలలో ఉన్నతస్థానమునొందదగినట్టిది. శ్రీ శాస్త్రిగారి యీగ్రంథమున్నూ భారతచరిత్రమనువదియున్నూ ఇంగ్లీషులో తర్జుమాయై ముద్రితమైయుండినవారికి ఖండఖండాంతరఖ్యాతి అవలీలగాలభ్యమయ్యుండెడిది. అట్టివాన్నిపుగ్రంథాలనెందరో పాశ్చాత్యులువ్రాసి అనర్హమగుకీర్తినిపొందినారు. ఈతరహావిమర్శక గ్రంథమే ఇంగ్లీషులోనుండునో అదెటుండునో ఊహింపనశక్యముకాదు. భారతీయులు, ఆంధ్రభారతీయపరిశోధకులు, పండితులు, సాధారణులు గాదరింతురు. ఏమిచేయగలము? "కాలోహ్యయం నిరవధిర్విపులాచపృథ్వీ".

సనాతన ఛాందసం

ఈగ్రంథాన్ని వ్యావహారిక శైలిలో నవహైదరాబాదులో కొందరుసనాతనులనిపేరుచెప్పుకొని స్వయంగాఏర్పడిన ఒకసంఘమువారు చేయుచిప్పుడుప్రచారం దొంగసంతకాలు, కవిత్వసంతకాలఫలితంగా వ్రాయబడినట్టిది. కర్త డాక్టరు ఎం. జి. కృష్ణారావుగారు సిద్దిపేట. వీరివద్దనే ఈలఘుపుస్తకం లభించును. ౧౬ పుటలది ఇందులౌకికశాస్త్రచర్చలుకలవు.

మంగమ్మ

కర్త: గుడిపాటి వెంకటచలంగారు ప్రకాశకులు ఆర్టికసాహిత్యగ్రంథమాల మచిలీపట్నం పుటలు ౧౨౧ వెల అరుణాలు,

మళ్లీ గుడిపాటివారు ఒకక్రొత్తగ్రంథంవ్రాసి ఆంధ్రులకు సమర్పించినారు మాహైదరాబాదుభాషలో వీరిని "చల్లాఖోరు"అనిఅనవచ్చును వీరికి వ్యభిచారంకథలు సంభోగములు, "గుడ్రపునిగాడ్పులు" "పాపంవేశ్యాతంత్రం" "నరకసౌఖ్యం"ఇట్టివేవేవ్రాసేదానికిరాసిని ఇంతవరకు కుజావుచేసుకొన్నారు. ఒకటిరెండుగ్రంథాలచదివినతర్వాత ఇకవీరిగ్రంథాలు చదువవలసినపనిలేదు. ఈకొత్తదనమేమిన్నీలేదు, ఒకదానిలో అత్తను అల్లుడుపొయ్యేకథవాస్తే ఇంకొకదానిలో చెల్లెలిని అన్నపొయ్యేకథవుంటుంది. ఒకదానిలో విశ్రాంతుపుకొన్నుఅయితే ఇంకోదానిలో కన్యకొన్నుఅవుతుంది. ప్రతికథలోను ఒకనిపెండ్లాన్ని ఇంకొకడుఎత్తుకపొయ్యేకథఉంటుంది. వాల్మీకిగారివీరున్ను ఏకాడవచలంగారిమంగమ్మయొక్కకథ. ఒక్కటేతత్వరభ్రమం ఇంకొకటిదక్షిణధ్రువం, వ్యభిచారకథలు సంఘాన్ని బాగుపరచవు. కాని ఆంధ్రదేశమంతటిపైనే అంతపుటుదల "చలం"గారికి వెండెత్తుంది. తనకునచినుతాకే అన్యాపదేశంగా చెప్పుకుంటారు. ఈమంగమ్మకథలో ౭౭ పుటలలో "వెంకటచలం" అనేపాత్రతోనే ఈవిధముగాపలికించినారు "ఎక్కడో అగుడిపాటివాడిపుస్తకాల్లో చదివావుయీమాటలు"ఈమంగమ్మకథపూర్వకథలకన్న అధ్వాన్నంగాఉంది. కామాక్షి పెండ్లికితండ్రిలేడు కన్యాదానమెట్లయ్యేనో నారాయణకు కామాక్షికి ౧౦మాటలలోనే పెట్టికుదిర్చింది. ఆతదరణంలోకూడా నాటుగానుదరించి కామాక్షివానితోసంభోగించి ఇంకఅట్లివాడేతనకుదొరకలేదు కారకుడుఅనిఅంటుంది. మొప్పునకొర్దం చేసిందివిరపప్పుకత. మంగమ్మనుంచి దేశ్యావ్యగ్రతకు ౫౫ ఏండ్లుదాటివతర్వాత మరొకమారు ఒకరిమీదఒకరు కలిగిపొయ్యేలోచనపోటమరించుకొనివచ్చింది. వృద్ధసరసంబాగానేఉంది. భావమునాలేదు సంభాషణలు చాలాభావుల పిచ్చివాయిండుగాలున్నవి. మేముగ్రంథకర్తను అభినందింపలేము అయినార్రై శ్వాబ్రాయం ఇర్వదియేదినాలలో ఈవిధమైన వ్యభిచారవాఙ్మయాన్ని యువకులు చదువుతూఉండెతప్పకుండా చదువురాకుండాకునన్నవే. గ్రంథమాలపేరుఆర్టిసాహిత్యగ్రంథమాలయని పేరు పెట్టినారు. ఇకముందు వ్యభిచారగ్రంథమాలఅనిపేరుపెట్టుకొంటేనేమో అనుభవం కలుగుతుంది.

సుబ్బారావు కమిటీ

హైదరాబాదు-దక్కన్, ౨౫ ౧౧

ఉస్మానియా విద్యార్థులఅల్లరులసంబంధములో వారుచేసినదుండగాలనుగురించి విచారించుటకొరకుకమిటీ సర్. వి. సుబ్బారావుగారి అధ్యక్షతలో ఏర్పాటైనది అందరికిన్ని తెలియును. ఈ స్వానియవిద్యాపీఠముపక్షీన వాదించుటకు నవాబ్ అక్బర్ యార్ జంగు బహద్దర్ గారికి దినము ౧౦౦౦ రూపాయిలచొప్పున ఫీసుఇచ్చినిలబెట్టియుండిరి, కానివిద్యార్థులు తరఫునకొంకవి ఈకమిటీకి రాలేదు. విద్యాపీఠముతరపు ప్రతిపక్షంగాఉండేదైపోయింది ముద్దయికిన్ని సుగ్నాలేకున్నా (వాదికిన్ని ప్రతివాదికిన్ని) ఒకవకీలె ఉండుసరిపోతాదులని ఆక్షేపించిరి ఇదిప్రధానకారణంకొవచ్చున్నది కానిఫీసుమాత్రం ఖండితంగా నష్టకారిగాఉండెను. అందుచేతనోయేమో ఇప్పుడుఅక్బర్యార్ జంగుగారు స్థానే హాల్స్ మహమ్మద్అహ్మద్ సాహెబ్ అన్సారీ బ్యారిస్టర్ అనేవారు ఏర్పాటైనారట,

అల్లరులవిచారణకమిటీ ౨౦ కొన్నాలుగు నాలుగు లపాటు విచారణచేయుచుండగా ఉంటుందట.

హైదరాబాదు యుద్ధ సహాయకనిధి

హైదరాబాదు-దక్కన్, ౨౫ ౧౧

౨౫-౧౦-౧౯౪౦ వరకు ౭,౨౫,౧౮౦ హాలీలు ౧.౫.౭ కల్దార్సు వసూలుఅయినవి.

కలచుండా ౬ ౬౯.౭౬౮ హాలీలు ౫౮,౫౮ కల్దార్సు, ౫౫-౧౮౦ శాశ్వతవసూళ్లయిన మొత్తం ౭,౫౯,౨౮ హాలీలు ౫౨,౭ కల్దార్సు!

ఈమొత్తాలు సహాశీశ్యనుండి, బళ్ళనుండి ఇతర కచ్చేరీలనుండి వసూలైనవి.

'నిగార్' నిషేధం

హైదరాబాదు-దక్కన్, ౨౫ ౧౧

లక్నోనుండి వెలువడు "నిగార్" అనుఉర్దూపత్రికను హైదరాబాదు ప్రభుత్వంవారురాష్ట్రానికి రాకుండా నిషేధించినారు.

(కొన్నిమాసాలక్రిందట ఈపత్రికలో ఖురాను షరీఫునుగురించి నిందపూర్వక చర్చలు వ్రాయబడియుండెను. దానిపై హైదరాబాదుపత్రికలలో ఆందోళనము కావింపబడెను.

గనోరియాబాధలనుండి

గుంటూరు సబ్ కోర్టులో—

Small cause suit No. 2/1940

కొత్తపూరు నాగేశ్వరరావు—వాది

ఎదిరి

ప్రతివాదులు:— 1. షేకుఫకీరుసాహెబు 2. షేకు బికారిసాహెబు 3 షేకుబడేమియాసాహెబు 4. షేకుమహమ్మద్ ఖాసింసాహెబు 5. షేకుభూషాసాహెబు 6. షేకువుద్దండుసాహెబు 7. షేకుఖలీలుసాహెబు 7. షేకువన్నెసాహెబు 9, షేకు అబ్దుల్ రహింసాహెబు 10. షేకుసలీసాహెబు,

సాకిన్ నైజాంయిలాకా కౌలాస్ తాలూకా మొగులూరు, పరిటాల D. M. O.

యీనెంబరువారి, ప్రతివాదులమీద దావాచేసి దావానోటీసులు, ప్రతివాదులకు ఎన్నిపర్యాయములుచేసినను తీసుకొనక నిరాకరించుచున్నందున కోర్టువారు పబ్లికేషన్ నిమిత్తం ది 29-11-40 వ తేదీకివాయిదావేసియున్నారు గనుక ప్రతివాదులైనవారు ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు పగలు 11 గంటలకు హాజరు తెలియపర్చుకోవలెను. లేనియెడల సదరుదావా వారిపరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందు మూలకముగా తెలియపర్చడమయినది.

గుంటూరు 20 11-40 } లక్కరాజు రామకోటయ్య వాదితరపు వకీలు

కరీంనగరం

విద్యాశాఖాధికారిరాక

(స్వ. వి.)

౧౯—౧౧—౩౯

ఈనాడు నాలుగుదినముల క్రిందటనిచ్చటికి విద్యాశాఖనాజము గారువిచ్చేసి జిల్లాలోనిముఖ్య గ్రామ నగరములలోని పాఠశాలలను దర్శించిరి. నిన్న సాయంకాలము స్థానిక హైస్కూల్ పక్షమున విద్యార్థుల స్కౌటు, శేలనావిప్రదర్శనము గావింపబడెను. నగరములోని వివిధ ప్రముఖులు, అధికారులు ఆహ్వానింపబడిరి. స్కౌటులు చాలబాగుగా ప్రదర్శించిరి.

హైదరాబాదు మోటార్ ఆయిల్ కంపెని-విద్యాసాగరుగారి విపరీతచర్యలు

౧౦ వైశేఖిన, హైదరాబాదు జనరల్ మ్యానేజరుగా ప్రస్తుతమేర్పడిన, విద్యాసాగరుగారు ఇచ్చటికి వచ్చి, కంపెనీకార్యవర్గమును లెక్కలు మొదలైనవి పరిశీలించిరి. ఈకంపెనీలో ఇద్దరు ఏజెంటులు ఇంతకుమొదలు ఏర్పరుపబడిరి, కొన్ని దినములక్రితమే రెండుపదవులను ఒకటిగా జేర్చిరి, ఇద్దరిలో ఒకరగు నరసింహామూర్తి గారిని స్టోర్ కీపరుగానియమించిరి. ఇట్లుజరిగిరెండుమూడునెలలలోనే శ్రీ విద్యాసాగరులవారు ఇచటికి వచ్చి నారట. వారు పైమూర్తి గారిలెక్కలు పరిశీలించి, అలెక్కలలో ఏదో తేడాలున్నావని నానాబూతులందిట్టుటయేకాక పాపమువారిని కొట్టుటకుకూడవచ్చినారట, కానిఎట్లో శాంతింపజేసిరట. ప్రతిఒకడిన ఇంక ఎట్టిపరిణామములుకలవో తెలియదు.

విద్యాగంధముగల నాగరికుల ఇట్టి చర్యలను ఎవ్వరుకూడ సహించరు. మూర్తి ఇట్టిఅవమానమును సహింపలేక ఎచ్చటికోఅదృశ్యుడైనాడు. పాపమేమిచేయును.

గ్రామపారిశుద్ధ్యం

ఈయూరిలో రోడ్లు, వీధులను పాయఖానాలవారు, పాపమువారేమిచేసిరో ఏకొన్నిసందుగొందులలోతప్ప ముఖ్యవీధులయందు శుభ్రముగానే శుభ్రపరచుచున్నారు. పెట్రోమాక్సు లైట్లుకూడ చీకటిరోడ్లయందు పెట్టుచున్నారు. కాని దీనిప్రతిఫలమేనో ఏమో సందుగొందులలో దరిద్రత్యము, ముఖ్యముగాహరిజనవాడలో శుభ్రపరచుటలేదు. ఊరిలోనున్నవారు వారేయకుండ చెవారిపైనేవదలియుండుట, కానిలైట్లుపెట్టుచున్నను వారలెవరును చూచుట లేదని జనులు చెప్పుచున్నారు.

ముఖ్యవీధులలో కొన్నిపాకలుదివరకొంపలు, లైట్లు చెల్లుచున్నవి, మరియు బిల్డింగులు దొడ్డ్లు మొదలగునవి శుభ్రపరచవలసియున్నది. ఈమురికివలన వాసనకు ఆరోగ్యము చెడిపోవుచున్నది. ఇచ్చటజరిగిన పరిశుభ్రత చర్యలు ఏమీకనబడుటలేదు. ఆరోగ్యమునకు హానికలుగుచున్నది.

ఊరంతా దాదాపు ఉప్పునీటియే. ఈనీటిలోనే స్నానము చేసిన వెంట్రుకలురాలును, కన్నులు మంటలెత్తును. ఊరివారు నీరిపైననే ఆధారపడియున్నారు. రోడ్లు మొదలగునవి ఇంతవరకు మంచిగనుండలేదు. ఏదో యొకటిచేయవలెను.

ఈమూడుజనులకు వారుపెట్టిన ప్రదక్షిణ మంచినీటిభావులు లేవు. ఈచెరువులలో నీరునీటిలో స్నానముచేయుదురు. కోట్టములలోనీటిపోవుటచే ఈనీటిని త్రాగుటవలన జబ్బులు వచ్చుచున్నవి. ఇది అధికారులు వెంటనే చూడవలెను.

మోటార్ బస్ వారి దౌర్జన్యములు

౮౧—౧౧—౩౯నాడు నేను నాస్నేహితుడగు జ్ఞానోబరావు టీచర్. బేగులూరునుండి నిజామాబాదుకువచ్చుచుంటిమి. మావద్ద మాఅధికారము సమకూర్చిన పైకముండెను. మధ్యవచ్చినచో (వాండేకు) సేట్ పై మోటారుబస్సులో కూర్చుంటిమి. నం (౭౮) మోటార్ బస్ టికట్ కలక్టరుగారు టిక్కటుకు ఎక్కువడబ్బు లాగదలచిరి కాని మేము అంగీకరించమైతిమి. అందుపై మమ్ములనిద్దరను ఒకాత్క రించి క్రిందికి త్రోసివేసిరి. విన మేము దీనాలాపములతో అనేకవిధముల ప్రతిమాలితిమి కాని కలక్టరుకు మాపై ఇసుమంతైనను దయరాదయ్యెను. పైనమితిలేని ఆనవిరామిబూతు వాక్యములచే మాకు నొప్పించిరి. చేయునదేమియులేక మానకతి మాననరించితిమి తుదకు బస్ వెళ్ళినతర్వాత ఉదయము ఎనిమిదిగంటలనుండి రాత్రి పదిగంటలవరకు మా వద్దరక్షముండుటచే భయకంపితులమై ఎట్లో పనరాని ఇడుములు బడుచు మానిజస్థానమును చేరితిమి. మాగతియే యిటులుండ భీదప్రయాణీకులగతి ఇంక ఎంతెంతో తెలియరాకున్నది. మోటారు బస్సుల పైనిమ్మి నిర్భయముగా చేరడలచినచో కాని ఇట్టిదుర్భరమైన అవరసంఘటనములు కలుగుచున్నవి ఎవరు లెక్కచేయుట లేదు.

సర్కారువారు మోటారుబస్సుల విషయమై ఎక్కువ పట్టుదలబూనుకొని ప్రయాణీకుల సౌకర్యము లోనరించవలెనని మా ప్రార్థించుచు మిపోలరిచుచుంటిమి. కావున సర్కారువారు మా మొరాలకించెదరుగాక.

ఇట్లు
చింతలవిఠ్ఠల్ గుప్త,
మోసరా, (నిజామాబాదు)

పాల్వంచ సంస్థానము

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము (వనకనూరు)
(స్వకీయ విలేఖరి)

౮౧౧—౧౧—౩౯ తారీఖున సాయంకాలము శ్రీ చిలకనూరి సుబ్బారావుగారి అధ్యక్షతక్రింద గ్రంథాలయములో వాగ్యసంఘసభ్యుల సమావేశము జరుపబడినది మొట్టమొదట ఈగ్రంథాలయసంస్థాపకులైన శ్రీయుత శర్మగారి భాషాసేవను, కార్యదీక్షను భారతతీర్థవారొసంగిన బిరుదమునుగురించియు సభికులకు వెల్లడించిరి. గ్రంథాలయపక్షమున, పాల్వంచలో జరుగబోవు అభినందనసభ సమావేశమున అభినందనపత్రము సమర్పించుటకును. ఉచితరీతి సన్మానించుటకును తీర్మానించిరి. పలువురప్పుడే విరాళములనొసగిరి. కోశాధ్యక్షులుగ శ్రీనిర్మలప్రకాశంగారివద్ద నిల్వహిమ్ము సరిమాముకొనగా తేలినసొమ్ము సంవత్సరాదికిచ్చేటట్లును, దానితోను, అధ్యక్షులితావునున్న నిల్వసొమ్ముతోను భవననిర్మాణము జరిగించుటకును తీర్మానించిరి. పిదప కార్యదర్శిలో నేపల్లి సీతారామస్వామిగారు వచ్చుకొన్నందున కొండుభొట్ల విశ్వనాథంగారిని కార్యదర్శిగా నెన్నుకొని ముందునుండి శ్రద్ధముగా నడుపవలెను. కార్యక్రమము జరిగించుటకు అంగీకరించిరి.

రుద్రంకోట గ్రంథాలయం

ఈ గ్రంథాలయపక్షమునకూడ శ్రీయుత శర్మగారికి సన్మానపత్రమునొసగ సంకల్పించిరి.

ఉపాధ్యాయ సంఘము

సంస్థానములోని ఉపాధ్యాయులకొరకు, విద్యాధికారికి ఇట్టి విషయము ప్రతిపాదింపబడును. దేశ భక్తికొరకు సన్మానించ ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది.

మహబూబునగరం

ఆంధ్ర బాలానంద సభ

(స్వ. వి.) ౫—౧—౩౯

ఈసంవత్సరము మొక్కట సభను శ్రీ వి. చెన్నకేశవు గారి అధ్యక్షతక్రింద, శ్రీ రాంపల్లి గారు ప్రస్తుత కార్యదర్శిగా ఎన్నిక జరిగినది. ఈ క్రింది వ్యాసములపై ప్రసంగములు, వ్యాసపఠనము జరిగినవి.

"విద్యార్థి సంఘము ప్రయోజనము" (శ్రీ మరా అ శ్రీ నివాసా)

ఆంధ్ర బాలానంద సభ ప్రతి వార్షికోత్సవము

ఇచ్చట "ఆంధ్ర బాలానంద సంఘము" స్థాపింపబడి నాలుగుసంవత్సరములు కావచ్చును. దీని ముఖ్యాశయములు, భాషాభివృద్ధి, సాంఘికాభివృద్ధి, దేశాభివృద్ధియే.

తే ౧౦ సాయంత్రము ఐదు గంటలకు శ్రీ సూర్యనారాయణ శాస్త్రిగారి అధ్యక్షతక్రింద ఒకగొప్ప బహిరంగసభ జరుపబడెను. ఈసభకు (౫౦౦)మంది విద్యార్థులేకాక తదితరజనము వచ్చియుండిరి ప్రార్థనతో సభ ప్రారంభింపబడెను.

సంఘకార్యదర్శిగారగు శ్రీ కొండారెడ్డి గారు గతవార్షికసభనుండి జరిగిన కార్యక్రమమును చేసినకృషిని వెల్లడించిరి. పిదప ప్రముఖులచే ఉపన్యాసములు జరిగెను. శ్రీ సత్యనారాయణగారు, మరికొందరు ప్రసంగించిరి. ఇందులో మొదట బహుమానముల ప్రదానము శ్రీ రెడ్డి విద్యార్థి, రంగవిద్యాపుల కరవచ్చినారు. వ్యాసరచనలో వంశి విద్యార్థులకు బహుమతులు.

సభకుకోచేసిన గౌరవాధ్యక్షులు కూడ అధ్యక్షుల వారిని వందనసమర్పణతో సభ ముగిసెను.

వీరరాఘవకవి ప్రాచీననిజాం రాష్ట్రకవి

శ్రీ చింతలపల్లి వీరరాఘవకవిగారిచే రచింపబడిన సుముఖ సందేశము (ప్రాచీన తాళపత్ర గ్రంథము) వారివంశీయులైన రామస్వామిశాస్త్రి గారు ౧౦ నామపురం పరాంకుశశర్మగారికి యిచ్చియుండిరి. ఆగ్రంథరాజము విస్మృతులైనకోపా ప్రదయుం సుముఖుకర తీసుకవెళ్లి పరిశోధన మండలి (లక్ష్మణరావు) లో చేర్చియుండిరి. పరిశోధకమండలి వార్షికోత్సవ సందర్భమున సుముఖవాణీవిలాసమును ముద్రింపనుచు గోలకొండ పత్రికా ముఖమున గారలకు తెలుపుచున్నారు. శ్రీ వీరరాఘవకవిగారి జన్మస్థానము విశాఖపట్టణ జిల్లా ... పత్రికా ముఖమున తెలుపబడినది. ఈకవి గారివిషయమై శ్రీకొండూరు ... అంధ్రకవి విమర్శనములో శ్రీ చింతలపల్లి వీరరాఘవకవి గారు ఆరామ ద్రావిడ నియోగి బ్రాహ్మణుడనియు జన్మస్థానము పూర్ణిమగా తెలుపక తుంగభద్రా ప్రాంతీయుడని వ్రాసినారు. శ్రీ గోలకొండ కవుల సంచికయందు (౫౦౦) పుటలో కవిజన్మస్థానముగంగాపురమని వ్రాసినారు. యింకా విరివంశీయులైన ఎల్లమంద్రి సంజీవాఖ్యులు ఆమయముపుట్టుచున్న గాపురమనియే వ్రాసినారు. హైదరాబాదు గ్రంథాలయము ... నాయకుడైన మాఅభిప్రాయము మాఅభిప్రాయము ... భారము ... శ్రీ చింతలపల్లి గ్రామము యున్నారు. ... ఈ గ్రామమందుకలదు. ... వారియొక్క పత్రిక చేర్చినది. మాకు తెలిసిన వరకు పత్రికాముఖమున తెలిపితిని.

ఇట్లు,
... శర్మ వైద్యా
(ప్రస్తుతనివాసం బోధేపల్లి)

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర కార్తీక బ॥ ౧౧

సోమవారము

హిందూవిద్యార్థుల మొర

మన రాష్ట్ర దురదృష్టంవలన ఏనాడు వందేమాతరం గానము రంగాని కెక్కెనో ఆనాటినుండి కొన్ని సమస్యలు బయలుదేరి నేటివరకును పరిష్కారము కాకపోయెను. వందేమాతరం తుది నిమిత్తమాత్రపు కారణమయ్యెను. అంతకు పూర్వమునుండి హిందూ విద్యార్థులకు కొన్ని సంకటాలుండెను. ఉస్మానియా విద్యాపీఠమువారు తమ దృక్పథం ప్రకారం ఏది ఉత్తమమని తమకుతోచెనో దానినివారు నిబంధించినారు- కాని అనుభవంలో హిందూవిద్యార్థులకుకొన్ని యిబ్బందులు వ్యక్తమైనవి- అందు వేషమొకటి "స్వస్థానవేషభాషాభి మతాస్సంతోకసప్రలుబ్ధధియః" అన్నాడు ఆంధ్రుల ఆదికవి. మరి విద్యార్థులా కళాశాలలోనివారు. రసగ్రహణసమర్థులే. హిందువుల కలవాటులేని లాగు షేర్వాని నిర్బంధముచేయుట వారికి సరిపోలేదు. పైగా భోజనకాలంలో హాస్టలులోని హిందూవిద్యార్థులు అదే లాగు షేర్వానీలతో భోజనంచేసే యేర్పాటుచేసియుండిరి. హిందువులకు దోవతితోను, ఉత్తరీయంతోను భోజనంచేసే ఆచారం అనాది సిద్ధమైనది. అట్టిచో వారికి అంగీనీ, దానిపై షేర్వానీని, ధోవతికిబదులు లాగును తొడిగించి భుజింపచేయుట వారి మతాచారావిరుద్ధం అనకతప్పదు. ఇతరులదృష్టిలో ఇది హిందువుల మరభ్యానమేకావచ్చును. కాని దాని సవరించుకొను అధికారం హిందువులకేకలదు. ఇతరులకులేదు. ఎట్లైతేనేమి ఇదిసవరణ అయిందని విన్నాము. సంతోషించినాము.

రెండవది మతబోధసమస్య. భారతదేశమందే పీఠములోను లేనిపద్ధతి—మతబోధను-మన ఉస్మాని యావిద్యాపీఠమువారేర్పాటుచేసినారు. ఇది తృతీయంపంథ. అయితే ఈ మూడవమార్గములోను మరల ఇంకొక చతుర్థపంథను తీసినారు. సున్నీలకు ఖురానెషరీఫుమున్నగు ఇస్లాం మతగ్రంథబోధయును (దీనియాత్) తక్కినవారికి "అఖ్లాఖియాత్"* అను పేరుగల నీతిశాస్త్రమును బోధచేయుట కేర్పాటుచేసిరి. అందులో వైదికనీతి సంబంధపు చర్చయేమియులేదు. అది హిందువులకు తృప్తికలిగించుట అటుండఅధికహానికి హేతువగును.

మూడవ యిబ్బందియేమన హిందువుల మాతృభాషలకు కళాశాలలలో సరియగు స్థానములేకున్నది. తెనుగు మరాఠీలలో ఎం. ఏ. డిగ్రి నుపెట్టినాము కదా అనవచ్చును. ఆ డిగ్రీల కేమివిలువా? అధికంగా ఏమిన్నిలేదు' అందుచేత అవి ఉన్నావకటే లేకున్నావకటే! మద్రాసు బొంబాయి విద్యాపీఠాలలోను ఇతర భారతీయ విద్యాపీఠాలలోను మాతృభాషను నిర్బంధముగా నేర్పించి పరీక్షించుచున్నారు. ఈ ఉస్మానియాలో ఆ ప్రకారంచేయలేదు. చేయనందున దేశభాషలు సర్వనాశన మగుచున్నవి. ఎంతవరకైతే మాతృభాష నిర్బంధ ద్వితీయ భాషగా కళాశాలలలో ఏర్పాటుకాదో అంతవరకు ఉస్మానియాపీఠము ముల్కీభాషల కపకారముచేసినదని చెప్పకతప్పదు —.

ఈరెండు యిబ్బందులను తొలగించుటకై హిందూవిద్యార్థులొక ఉపాయం సూచించియుండిరి, అదిమతవిద్యను మాతృభాషలో చెప్పించవలెననుట. మతవిద్యను కళాశాలలలో చరిత్ర, సైన్సువలె "ఫిలాసఫీ" శాఖలోచేర్చుట యుక్తము కాని ప్రత్యేక ప్రత్యేకము గా ఖురాన్, బైబిల్ వేదాలు చెప్పించుకుంటూ కూర్చోవడం ప్రశస్తంకాదు. మన దేశంలో ఇంతవరకే మతంబాగా ఒంటబట్టినది. నెత్తికెక్కినది. తత్ఫలితంగా అప్పుడప్పుడు నెత్తులు పగులుతూ ఉండును. మతం జనులకునల్లమందువంటిది. (Religion is the opium of the peo ple) అని అన్నాడు కారల్ మార్క్సుగారు; అయితే మా మాటమెవరు వింటారు. మతబోధతప్పదు. తప్పనప్పుడు హిందూవిద్యార్థులు కోరినప్రకారం ఆమతబోధ వారి మాతృభాషలలో బోధించుటయుక్తము.

"అప్రమాశ్చసిక్తాపి రశ్చత్పృస్తావకాక్రియా ద్వర్థకరీప్రసిద్ధా." అన్నట్లుగానుండును.

అయితే హిందువులందరికిన్ని తృప్తి అయ్యేమత గ్రంథంకూడా ఉన్నదా? అని అనవచ్చును. శైవులున్నారు, వైష్ణవులున్నారు, సనాతనులున్నారు, అద్వైతులున్నారు. అందరికిన్ని తృప్తినిచ్చే మతగ్రంథాలున్నవా? అంటే ఉన్నవి. అవి భగవద్గీత—దశోపనిషత్తులు. వాటిని ముల్కీభాషలలో బాగుగా వ్రాయించి బోధించవచ్చును

ఈవిషయంలో గతసంవత్సరం సమాధానం కుదుర్చిపంపించిన పెద్దలు కొందరున్నారు. వారు రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు, యం. నరసింగరావుగారు, కాశీనాథరావు వైద్యగారు, రాయప్రోలు సుబ్బారావుగారు, ప్రొవైస్ ఛాన్సలర్, ఆ—ంగారు, అ హార్ హుసేన్ హారోంసెక్రెటరీగారు, విద్యాశాఖా—జం గారు అను మహాశయులు. ౨౦ దినాల క్రిందట ఉస్మానియా హిందూవిద్యార్థులీవిషయాన్ని ఎరిస్కరించుకొని "ప్రమయ్యా ఇందరు పెద్దమనుష్యులుకలిసి మీకు న్యాయం చేయింగలుతాము మీకోరికప్రకారం మీ మాతృభాషలకు స్థానం ఇప్పించుతాము. మాయమతవిద్యకు ఏర్పాటుచేయించుతాము. మీరునెమ్మదిగా మీమీ కళాశాలలలో చేరుకొండి" అని కోరినటిలిలి — — ఏమాటికి పైగా గతించినను ఏమిన్నికాలేదేమి" అని ఆరుపులు ఒకప్రకటనగావించిరి. ఆయినెయిందో చిత్రమేమంటే ౨౦ దినాలు గడచినను ఈ ప్రకటనను గాదనలేనారుకాని, అందరూ అర్థా లున్ననకాని,

మేమట్లు వాగ్దత్తము చేసినామా? లేదు అనికాని అన్న వారెవ్వరున్నూలేరు. అందుచేత విద్యార్థులప్రకటన సత్యమనుటలో సందేహము కలుగుటలేదు. మరి మధ్యవర్తులైన పెద్దమనుష్యు లెందుకు తమ నైతికబాధ్యతను పూర్తిచేయక పోయిరి.

ఒకరు మాతో ఇట్లువాదించినారు. తెనుగు మరాఠీ కర్ణాటకభాషా సంస్కృతులను ఉర్దూలో బోధించే ఏర్పాటుచాలదా అని. ఇంతకన్న వెర్రిఆలోచన మరొకటిలేదు. ఈ మూడుభాషలలోని పండితులు ఉర్దూఫార్సీలలోకూడా పాండిత్యం సంపాదించుకోవలెను లేదా కొన్ని తెనుగు ప్రాథమిక బళ్లలో నున్నట్లుగా మునల్మానులే తెనుగు మరాఠీ విద్వాంసులై ఉభయభాషాప్రవీణులై బోధించవలెను. ఇదెట్లుండనగా ఇంగ్లాండు దేశములో ఇంగ్లీషుబాలుర విజ్ఞానాభివృద్ధికొరకై ఇంగ్లీషు భాషాసంస్కృతిని అరబ్బీలో బోధించవలెను అని ఒక శాసనము చేసినట్లుండునో అట్లుండును. ఇట్టివిచ్చి ఆ ష్టి మనదయా మయమగు ప్రభుత్వము ఎన్నటికిని చేయదని మేము గట్టిగా చెప్పగలము,

మనకు ఇంకెనుమంచి దినాలుదాపురించలేదు. లేకపోతే గోరక్షణోద్యోగసంఘాలకంతా గొడ్డలిపెట్టు కావలెనా? ఈ అల్పవిషయాలకు ఇంతపెద్ద ఆర్భాటము కావలెనా? మన ప్రభుత్వమువారు ఉత్సాహవంతులును యువకులును, ప్రభుభక్త దేశభక్త కలవారును అయిన, హిందూవిద్యార్థుల యాచిన్నకోరికలను గుర్తించి వెంటనే పూర్తిచేయుదురని మనవి చేసికొనుచున్నాము.

ప్రభుత్వము కోరిన ఖర్చుమొత్తం నిరాకరణ

భారత శాసనసభ అసెంబ్లీ నిర్ణయము

ముస్లింలీగువారు తటస్థులగుట

నవంబరు ౧౯వ తేదినాటికి ఇండియా ప్రభుత్వమువారు తమఖర్చులకు అవసరమైన ఖర్చుమొత్తమునకు భారతశాసనసభ అసెంబ్లీవారి అనుమతిని కోరిఅయిదురోజులయ్యెను ఇన్నిరోజులచర్చతర్వాత అసెంబ్లీలో అధికసంఖ్యాక సభ్యులు అనుమతి నిరాకరించిరి ౧౯వతేదినాడు అసెంబ్లీ యందలి వేర్వేరుపక్షములనాయకులు ఉపన్యసించినతర్వాత తుదకుప్రభుత్వపక్షమున ఆర్థికమంత్రి సర్ జెరిమీ రెయిస్మన్ గారు జవాబిచ్చిరి. ఓట్లుగైకొనగా అధికారసభ్యులు, ప్రభుత్వనియుక్తులగు అనధికారసభ్యులు (జోషిగారుతప్ప), యూరోపీయులు అయిదుఆరుమందిమాత్రము ప్రజలచే ఎన్నుకొనబడిన భారతీయసభ్యులు ప్రభుత్వపక్షమునకుఓటు లనిచ్చిరి ముస్లింలీగువారు తటస్థులయియుండిరి కాంగ్రెసు వారును నేషనలిస్టుపార్టీవారును కలిసి ప్రభుత్వమునకు వ్యతిరేకముగ ఓటుల నిచ్చిరి మొత్తంమీద ౫౩ఓట్లుఖర్చు మొత్తమునకుప్రతికూలముకును, ౫౪ఓట్లుఅనుకూలముగనువచ్చినవి.

శ్రీయుత భూలాభాయిగారు గావించినఉపన్యాసము ముందిదివరకెన్నడుచేసి యుండలేదు "స్వాతంత్ర్యంకొరకును ప్రజాస్వామిక వ్యవస్థకొరకును కలిసిపోరాడుటకు కాంగ్రెసు యిష్టపడుము నేయుండెను, కాని బ్రిటను ఏనాగరికతకొరకై తానుపోరాడవలచినట్లుచెప్పుచున్నదో ఆనాగరికతవల్ల భారతదేశమునకుశాశ్వతదాస్య మేయగునో, ఈదేశములో జనులకు ఎట్టిఆస్థయు ఉండజాలదనుట స్పష్టము. భారతదేశమున జాతీయప్రభుత్వము ఉండవలెనని బ్రిటను కోరుచున్నదనియు, ఆప్రభుత్వము తనదేశములో ప్రభుత్వమువలెనే ఉండగలదనియు అమెరీగారుచెప్పినారు, కాంగ్రెసుపార్టీ ప్రభుత్వమునుగాక అన్నివిధముల జాతీయమైన ప్రభుత్వమునే కోరినది" అని దేశాయిగారుచెప్పిరి.

బ్రిటనుయుద్ధమునకై ప్రతిరోజు ౧౮ కోట్లుఖర్చుపెట్టుచుండ ప్రభుత్వమువారిపుడు కోరినదివా టు౫ నెలలకగాను రమారమిమాత్రమే అగుటవల్ల ప్రభుత్వమువారు కోరినదియుద్ధపు ఖర్చుకైడబ్బుఅనిచెప్పుటకంటె తమయుద్ధప్రయత్నములకుభారతదేశము సమ్మతించుచున్నదని ప్రపంచమునుసమ్మతింపజేయుటయే. యిందుకు కాంగ్రెసు సమ్మతింపజాలదు, అని దేశాయిగారు చెప్పిరి.

యుద్ధ ప్రకటనకు ముందు ఎందుకు విచారించలేదు?

పోయిన సెప్టెంబరు నెలలో ఈసభవారిని విచారించ మనుమని ప్రజలచే ఎన్నుకొనబడినట్టిసభ్యులు అప్పుడు సభకురానందువల్ల సభలోఅన్నిపక్షముల ప్రతినిధులు లేనట్లయ్యెనని ప్రభుత్వపక్షమున చెప్పినమాటకు దేశాయిగారుసమాధానమిచ్చుచు కాంగ్రెసు పక్షసభ్యులు ఏకారణముచే సభకురాకపోయిరో వివరించిరి కాంగ్రెసుపార్టీవారు అట్లు రాకుండుటకై నిర్ణయించుకొనుటకు ముందు ఈసభ ౧౯ రు ఇండియా బ్రిటనుల ఒడంబడికను త్రోసి వేసియుండినను కేవలము గవర్నరు జనరలుగారి అధికారముచే అదిశాసనసమ్మతముగ చేయబడెననిరి చేయవలసినపనులపట్ల మేమీ సభలో మీతో అంగీకరించినపుడు మాత్రమే మమ్ములనుపయోగించుకొనుటయు, మేము భిన్నాభిప్రాయం చెప్పినపుడు మేముండియుప్రయోజనము లేకుండపోవుటయుఅయినచో, అవిధముగామమ్ముల నుపయోగించుకొననీయమనిరి "మీకధికారముండవచ్చును.గాని దానినిమీరు ఓడినప్పుడెల్ల ఉపయోగించవలెననివిధిలేదు. కార్యనిర్వాహకాధికారుల కుబాధ్యతలేని అధికారమును ఇచ్చేదగా తప్పమరియొకటి భారత రాజ్యాంగ శాసనములో లేనట్లుగాఈదేశాన్ని పాలించుటకు మేము ఒప్పుకొనము ఈసభవారిఅభిప్రాయమును కేవలముతమా మాకేలయినచో యీసభలో మ. ఒకసెంతమాత్రము ఉండవలసిన అవసరము లేదనిమేమెంచితిమి. ప్రచారముకొరకుగాను అవసరమైనంతకాలము మేమీసభలోఉన్నతర్వాత, మీకనితీరనట్లెంచితిమి ఇప్పుడు వచ్చిన కారణమేమన, ఇపుడు వచ్చిన విషయంలో మేమెవరికి ప్రతినిధులమో వారల అభిప్రాయమును తెల్పుట మావిధియని తలంచితిమి" అనిదేశాయిగారు చెప్పిరి

జాతిగతగర్వము

గతించిన లోపములను లెక్కచేయ వద్దనియు, బేరమాడవద్దనియు భారతదేశమునకు విజ్ఞప్తిచేయుచున్నారు, తమజాతిగొప్పదగు గర్వము నంతకంటె ఎక్కువగా నున్నట్లు ఎక్కడైనా చూచినారా? అనిదేశాయి గారడిగిరి. "మాకధికారమున్నది మీరుమాకుసాధనామాత్రులైపోరావలసినది". అనిచెప్పవలసినది. భారతదేశములో బ్రిటనుప్రతినిధులుగారు బేరమదేదైననకో, నేనుదానినిఖాటనే నిరాకరించెదను" అనిదేశాయిగారు చెప్పిరి.

కపటవేషము

ప్రజాస్వామిక వ్యవస్థను మెచ్చుకొనుచు, ఈ యుద్ధముప్రజాస్వామిక వ్యవస్థకొరకై చేయబడుచున్నదని చెప్పుట కపటమగునని దేశాయిగారు చెప్పిరి- "ఎవరి ప్రజాస్వామిక వ్యవస్థ? మీ ప్రజాస్వామిక వ్యవస్థయు, మాదాస్యము అయినచో అదికపట వచనమే భారతదేశము ఎన్నడును వెనుకడుగువేసి యుండలేదు"- కూలిసేనల గురించి చాలాచెప్పినారు- తనదేశపుస్వాతంత్ర్యము కొరకో లేక మరొకరి దేశపు స్వాతంత్ర్యం కొరకో పోరాడుచుండు -- మరొకరిదేశపు స్వాతంత్ర్యముకొరకుపోరాటమైనదో, అట్టిపోరాటము చేయువాడు కూలి సైనికుడు గాక మరేమగును?

గాంధిమహాత్ముడు మన్నిమున్నగువారల వచనములను ఉపహరించినందులకు సమాధానమిచ్చుచు దేశాయిగారు అప్రకటనలు బ్రిటనుపట్ల సానుభూతిని తెలుపుచున్నవనుమాట నిజమేననిరి- ఇపుడు ఆదికాదని ఎవరును అనలేము రంగంపకుమువారు ఏమిచేయకుండానే ఆసానుభూతినిపొందవలెనని ఉద్దేశించినగదా! అడిగినకొద్దిపాటికోరికనుతీర్చక మీకు పూర్వమువలె సానుభూతి లేదనిన, అందులో సంబంధమేమి గలదు? "మీరు భారతదేశమునకు న్యాయముచేయుటకు తలంపున్నట్లు నటించిరి- మేము నిజమేనని నమ్మితిమి- మీమాట నమ్మదగినదని మేము తలంచినందుకు మాదితప్పగునా? మొదటినుండియు మేముమిమ్ములను నమ్మరాదని మాకోరికయా? నీవుచెప్పినది మనస్ఫూర్తియైనదని తలచుటలో మాది తెలివితక్కువయా?" (నవ్వు) ఇప్పటికిని గాంధిమహాత్ముడు బ్రిటనును ఇబ్బందిపెట్టుటకు యిష్టపడుటలేదు_కాని అట్లని ఆత్మవినాశమునకు ఒప్పుకొనజాలమని మహాత్ముడే విశదపరచినాడు-"మీకపటమునకు ఆచ్ఛాదనగా ఇతరుని సౌజన్యమును ఉపయోగించుకొనుట మీకు తగదు-

మేముఓడితే ఏమగునని ప్రశ్న వేసినారు_ ఆ ప్రశ్నకు అందులోనే జవాబున్నది. మీరుఓడినచో, ఆమేదేమున్నది, మీరుఓడుటయే ఆరోది_(నవ్వు) నేనుఎప్పటికిని ఓడియేఉందును. భగవంతుడు మనయిరువురిని రక్షించును_(మరీనవ్వు) భయపెట్టుటయే నాదితప్ప_"బ్రిటను మ్యూనిచ్ కుపోయినపుడు తనఅనుకూలము చూచుకొనిపోయినది_తనకు అనుకూలమనితోచినపుడే యుద్ధమునకుదిగినది_ తనకు అనుకూలమనితోచినపుడే సంధిచేసికొనగలదు"

ముగింపు

భారతదేశము యుద్ధమునకు మనస్ఫూర్తిగా సహాయముచేయు న్నదని ప్రచారముచేయుట తప్ప_ ఇస్లాందేశాలు సహాయముచేయుచున్నవని ప్రపంచమునకు చాటుటయు తప్పే_ ముసల్మానుదేశాలన్నియు తటస్థముగనున్నవి-"ఈ యుద్ధంలో మేముసహాయముచేయజాలము" అనిదేశాయిగారు ముగించిరి_

రూపాయినోట్లకు రూపాయనాణెములు విధిగాదొరుకునా!

భారతశాసనసభయగు అసెంబ్లీలో నవంబరు ౧౯వ తేదినాడు ప్రశ్నలసమయమున "ఒకరూపాయనోటుకు విధిగారూపాయినాణెమును ప్రభుత్వమువారిత్తురా" అనుప్రశ్నకు ఆర్థికమంత్రి సర్ జెరిమీరెయిస్మన్ గారు ఇట్లుజవాబిచ్చిరి, "ఇవ్వరు. ఈనోట్లుప్రజలఅసౌకర్యముతొలగించుటకై నాణెములతోడుగా ఉండునను ఉద్దేశ్యముతో వాడుకకు తేబడినవి ఈనోట్లకు నాణెములను విధిగాయివ్వవలసినచో అఉద్దేశ్యమునకే విఘాతముకలుగును_ అయినను చిల్లరను ఇచ్చెదరు,,-

---

ఆనీగారి ఆక్షేపణ

ఆనీ గారు భారతదేశసేనలను బయటికి భారతదేశరక్షణకంటె అన్యమైన పనికై పంపించవలసినప్పుడెల్ల అసెంబ్లీవారి అనుమతి పొందు ఆచారమున్నదనియు, ఇపుడు అనుమతిలేకుండ పంపించినందుకు భారతదేశపు సరిహద్దు ఈజిప్టు, సింగపూరులవరకు వ్యాపించినదని భారతదేశములో ఎవరినిగాని అడగకుండానే చెప్పుచున్నారనియు ఆక్షేపించిరి. చాట్ఫీల్డు నివేదికను ఈనాడు వ్రాసిఉన్నట్లయితే, నానిరచయితలు భారతదేశపు ఎల్లలను ఒకవైపు జిబ్రాల్టరువరకు విస్తరించియుందురని ఆనీగారుచెప్పగానే మరియొకరు ఇంగ్లాండు తీరమువరకుఅని చెప్పిరి. మరయొకవైపు జపానుతీరమువరకుఅని ఆనేగారుచెప్పిరి_ ౧౯౨౭లో భారతదేశము బర్మానుంచియు ఏడెనుండియు విడదీసినారు ఇప్పుడు దానిపిల్లలను నైసర్గికమైన సరిహద్దులకావలికి వ్యాపింపజేసినారు_అందువల్ల యీయుద్ధము భారతదేశముకొఱకై చేయబడుచున్నదని చెప్పుటకు వీలులేకుండాఉన్నదని ఆనీగారాక్షేపించిరి'

ఓట్లు

అన్నిపక్షములవారును తమవైఖరులను విశదపరచుచు ఉపన్యసించినతర్వాత ప్రభుత్వమువారు వారుకోరిన ఖర్చుపద్దులకు సమ్మతించువారలందరు ఒకవైపునను, వ్యతిరేకించువారలందరు ఒకవైపునను నిలిచిపోయిరి: మొదటివారిసంఖ్య ౫౪ రెండవవారిసంఖ్య ౫౩అని ప్రకటించబడగానే కాంగ్రెసుసభ్యులు "రాజీనామానీయండి" అని కేకలనువేసిరి

మరల నిరాకరణ

నవంబరు ౨౦వతేదిన ప్రభుత్వమువారుకోరిన ఖర్చుపద్దులను ఆమోదించవలెననికోరుచు గవర్నరుజనరలు గారు పంపినశిఫారసుతోసహా మరల అసెంబ్లీసభలో ప్రవేశపెట్టగా ఈసారికూడ అనుకూలముగ ౫౪ఓట్లును వ్యతిరేకముగ ౫౫ ఓట్లును వచ్చినవి

వైస్రాయిగారు సర్టిఫై చేయుట

నవంబరు ౨౧వతేదిన గవర్నరుజనరలుగారు ఖర్చుపద్దులను సర్టిఫైచేసినారు. అనగా శాసనసభవారి అనుమతిలేకున్నా చెల్లునట్లును అధికారానుమతిని ఇచ్చినారు.

ఎప్పుడూ ఆలస్యమే

బ్రిటిషు రాజకీయ తంత్రముయొక్క లోపములు

మద్రాసు నవంబరు ౧౭

మైలాపూరులోని రసదేశాలునందు శనివారము సాయంత్రమునందు సి. రాజగోపాలాచార్యులుగారు పన్యసించుచు యుద్ధమునెడ కాంగ్రెసువారి అభిప్రాయమును, సత్యాగ్రహమును ప్రారంభించుటకు నిశ్చయించుటను బలపరచిరి. కొన్ని రోజులలో మీకు పరిస్థితులను తెలియజెప్పుటకు ఎవరును యుండకపోవచ్చును. ఇంగ్లండు తన స్వాతంత్ర్యమునకై పోరాడుచున్నది. కాని హిందూదేశమును స్వాతంత్ర్యమునకై పోరాటము మరచిపోవలయునని తలపరాదనిరి. బ్రిటిషురాజ్యతంత్రము చాల వెనుకబడియున్నది. అది ప్రస్తుత పరిస్థితికి అనుకూలముగా నుండవలయుననిరి. మరియు తనకుతానే హిందూదేశము సహాయముజేయుటకురాగా బ్రిటను బ్రిటను తిరస్కరించినదనిరి. బ్రిటనురాజ్యతంత్రము అధికారలస్యమనిరి.

ఆవెనుక జిన్నాగారిని భారతమంత్రిపదవికి కాంగ్రెసు అంగీకరించును అను సూచనచేసి యుంటివనియు అది బ్రిటిషువారు భారతీయులకు అధికారము మార్పుచేయకపూర్వము జేయుటవల్ల అర్థములేదనియు, అది ఆచరణయోగ్యము కాదనిరి.

ఇంక కొన్ని దినములలో సంగతులు వివరించి చెప్పుటకు ఎవరును ఉండకపోవచ్చుననియు, తామేయిాలోపుగా అరెస్టుకావచ్చునయు, చెప్పిరి.

కాంగ్రెసుపై మొట్టమొదటివిమర్శ రేమనగా బ్రిటను న్యాయమైనయుద్ధము జేయుచుండగా ఎందుకు హిందేశము యుద్ధములో పాల్గొని సహాయము జేయననువది దానికిసమాధానము చెప్పుచు ఆచారిగారు చాలమంది విమర్శకులుయిట్లే యభిప్రాయముపడుచున్నారనియు, అందులో తమఇంగ్లీషుస్నేహితులుగూడా అట్లే అభిప్రాయపడుచున్నారనియు, వారికియిప్పుడు చెప్పినయెడల అర్థముగాదనియు బ్రిటనుస్వాతంత్ర్యముగోల్పోయి జర్మనీకి లోబడిపోయి, ఆదుష్పరిపాలనలోపడరాదని పాట్లు పడుచున్నపుడు అర్థమగుననియు, అప్పుడు ఎందుకు భారతీయులు స్వాతంత్ర్యమునకు పెనగులాడుచున్నారో తెలిసివచ్చునని చెప్పిరి ఈసందర్భమున తాము శ్రీయుత ఇ. వి రామస్వామిగారిని కలుసుకొనుటలోయేమి అభిప్రాయం లేదనియుయీవిషయమును అంతప్రాముఖ్యమునకు తీసుకొని రావలసినపనిలేదనిరి.

బ్రిటను ప్రజాస్వామికమునకై యుద్ధము జేయునప్పుడు భారతదేశము యుద్ధములో బ్రిటనుకు యెందుకు సహాయము జేయదనువిమర్శనకు సమాధానము జెప్పుచు బ్రిటనుప్రజాస్వామికమునకై యుద్ధముజేయుటలేదని కొన్ని దేశములలో యున్నటువంటి వివిధరకములైన ప్రజాస్వామికములను రక్షించుటకై జేయుచున్నదనిగాని ప్రజాస్వామికాభిప్రాయమును పునః పతిష్ఠిజేసి రక్షించుటకు గాదనిరి నియంతృత్వంగాని ప్రజాస్వామికము గాని కొందరివ్యక్తులకు సంబంధించినది గాదనియు, కొందరివ్యక్తులను చంపినంత మాత్రమున నాశనము గాదనియు తత్వములు స్వతంత్రమైనవనియు చెప్పిరి

బాల్యవివాహనిషేధము

కొచ్చినుశాసనసభ శాసనము నామోదించుట

కొచ్చిను శాసనసభలో నేడు శ్రీమతి ... మ్మ యజ్ మెనాజ్ గారు ప్రతిపాదించియుండిన బాల్యవివాహ నిషేధశాసనమునుగురించి ఓట్లనులెక్కించగా అనుకూలముగా ౨౧ ఓట్లను ప్రతికూలముగ ౭ ఓట్లునువచ్చినవి. ఈశాసనముచే ౧౮ ఏండ్లవయస్సును లోబడినబాలురకును ౧౪ ఏండ్లవయస్సులోబడిన బాలికలకును వివాహములుచేయరాదని విధించబడుచున్నది ప్రభుత్వపక్షసభ్యులు తమతమ అభిప్రాయముప్రకారము ఓటులనిచ్చుటకు ప్రభుత్వమువారు స్వాతంత్ర్యమొసగిరి

రాజస్థాన్

హైదరాబాదు(దక్కన్), ౨౧ ...

రాజస్థాన్ ప్రెస్సుకు ప్రభుత్వగనాటు మూలించియుండిరి. మరల ముద్రాధికారి ప్రా... పడుటచేత సెలవిచ్చినారు

నీరడు

స్వీబాక్టిసి

(స్వ-వి) ౧౫-౧౧-౪౦

ఈగ్రామము ఖమ్మంతాలూకాలో చేరినది. ఇచటినుండి ప్రతిరోజు రెండుమైళ్ళదూరమున్న చింతకానికి పోలీసుఅమీనుసాబుగారికి గడ్డినాల్గురోజులకొకసారి నాల్గేసికట్లమోపులు నెలకు ౫-౬ సొల్లు కోళ్లు, చేరుకుంటూవుండాలట, ఇదంతాబలోతాదారులైన మాదుగులేచెయ్యాలట, కోళ్ళకు కొంతవెల దొరుకుతుందట కాని రూపాయికి పావులాఅట. దయచేసి అమీర్ సాబుగారు వెట్టిబాధను తొలగించుతారని మాఆశ,

కాలమానస్థితి

ఈసంవత్సరము వర్షములు సక్రమముగా నెరవేరినవి. వెరుశనగధర పడిపోవడమువల్ల రైతు గుండెపగిలా ను-సిస్తుబూన్చటాని చాలా ఆతురపడుచున్నారు. అప్పాకువాడు ౫-౬వందల రూపాయలుఖర్చుపెట్టి పూర్వపు గచ్చుబందరి మరమ్మతుచేస్తే ౨౦, ౩౦ పుట్లవడ్లు పండుతవి. ఈపనివారు త్వరలోముగించుతారని రైతులు ఉవ్విళ్ళూరుచున్నారు, ౩ ఆణాల మాఫీ దొరకకపోతే రైతుచాలాబాధపడేటట్లున్నది.

యుద్ధసహాయం

ఈసంవత్సరం క్రిస్మస్‌పండుగదినము శుభపత్రాలను ముద్రించుటమానివేయుటకు అందు మిగులు ద్రవ్యాన్ని యుద్ధానికిపంపుటకును హైదరాబాదు యుద్ధసహాయక సమితివారు సర్ అక్బర్ హైదరీగారి ఆధ్యక్షతలో నిర్ణయించిరి.

ఖూనీకి శిక్ష

హైదరాబాదు (దక్కన్), ౨౧

మెదకు సెషన్సుజడ్జిగారు జమీరుమను ... జనాబ్‌లయిన ముహమ్మద్ అను ... నకు ఉరిశిక్ష విధించినారు.

విషయమేమనగా నిందితుడు ... తన భార్యయైన నూర్బీ అనేదానిపైన అనుమానం తీరింగి యిద్దరికి వాగ్వాదంముదిరింది మధ్యన వాని తమ్ముడు అడ్డపడినాడు, అనేదానికిగాని వాని పైబడిపొడిచినాడు నూర్బీపారిపోయింది. నిందితుడు వెంటబడినాడు అమెను పొడిచిచంపినాడు, దాని ప్రియుడైన ఆబూదుఅనేవాన్నికూడ పొడిచి చంపిడు తర్వాత తానే యింతపనికార్యం చేసినాను సుమాఅని దగ్గరి పోలీసుస్టేషన్ లో పోయి చెప్పకొని అరెస్టుచేయించుకొన్నాడు. సెషన్‌లో తప్పలితంగా ఉరిశిక్ష వేయబడిరి

కావలెను

మాయొక్క విదేశములందున్న సైనికవర్గము లకొరకు ఏదేనిచదువుటకు పుస్తకములు, సచిత్రవారపత్రికలు, మేగజీనులు పీరియాడికల్స్ పాతవి సైనికులుపటిని యివ్వవలసియుండి, సునాయాసముగ తెప్పించుకొలేరు కాబట్టి వారు మీసహాయముమీద ఆధారపడియున్నారు యేదో కొంతచదివి వారికొరకు యాపనముచేయుటకు యివారికి కావలెను. భారతీయసైనికులును, బ్రిటిషుసైనికులుకూడ వీటిని ప్రీతితో చదువుదురు ... ర్యులకు స్త్రీలపత్రికలన్న ప్రీతి.

అందుచే వీనిపంపదలచుకొన్న దేదియున్ననూ బషీరుబాగు ఎదురుగానున్న లేడీస్‌క్లబ్బునకు గాని, మిసెస్‌హాలివ్స్, బేగంపేటకు గాని దయ చేసిపంపుడు

యూనానీ హాస్పిటల్ కీపు

హైదరాబాదు (దక్కన్), ౨౧

... నవంబరునాడు ... ఒక ఆఫీసరు ... నిజాము ... యూనానీ ఆసుపత్రి హకీంగారైన ... అహ్మదు ... అనువారు ... అను ... పోగా ... ఎంబడి ... నాడట

వనపర్తిలో హర్తాల్

హైస్కూలు ముఖ్యోపాధ్యాయుడు (Head master) ... పరీక్ష ఫీజుల ... నువిద్యార్థులకు ... వర్తింపు ... చేసినారను మిషచేత విద్యార్థులంతా హర్తాల్ చేసినారని తెలియవచ్చుచున్నది.

హర్కారే అపీలు

హైదరాబాదు(దక్కన్), ౨౧

నాగపూరు నివాసియైన హర్కారే అనువారు రాజద్రోహ నేరం చేసినారని క్రింది కోర్టువారు ... శిక్ష విధించిరి. అందుపై హర్కారేగారు హైకోర్టులో అపీలు చేసుకున్నారు.

భోపాల్ నవాబు

హైదరాబాదు [దక్కన్], ౨౧

భోపాలునవాబుగారు హైదరాబాదుకు ... నవంబరు ... వచ్చుచున్నారు.

శివరాజబహద్దర్ సంస్థానం

హైదరాబాదు (దక్కన్) ౨౧

పైసంస్థానకార్యదర్శిగా ము. అజీజుహసన్. ఫైనాన్సుశాఖలోని పెన్షన్ అధికారి ఏర్పాటైనాడు.

విన్నారా

౧౧-౧౧-౪౦ దివ్యవాణిలో పట్వారి నారాయణ మొండిచేస్తు ఆదర్శ కిరల వ్యాసము జడవిడిచి అందు అవాంతరమున ఉదహరించిన పెద్దమనుష్యులకు తేలిన సత్యము నామాటవివరము ఏర్పడి నేనుతిప్పుడు వాతలు వాసినట్టు సర్వము నాకల్పితమయినట్లు సాహసము చేసి వ్యాసము ముగించినారు.

ఈ అంజనేయశర్మగారు వ్రాసినది సర్వము ప్రత్యక్షము గా "గుజరాతి పంతులు" అనుదానికి "మొండిపట్టు" గా గ్రహించినారు. అబద్ధమునుకొండించుటకు మొండిపట్టుగలవారు మాగ్రామమున చాలాగలరు. సత్యమైనవిషయము వ్రాస్తె చివాటి య్యలేక మిన్నకుండు పూలోటివాంగ్లేండరలో యుండగా అని నానమ్మకము. ౧౪-౧౦-౪౦ నాటి గోలకొండ పత్రికలో ప్రచురించబడిన ముక్తి వ్యాసమువార్ని యుటకు సిగ్గు లేకపోక మరెవ్వరునుకూడ సాహసింపకుండు. నిజము తెలిసికొనుటకై బజారులో సభ సమావేశము పరచిన సర్వమును రుజువుపరచగలనని తెలుపుచుంటి. మట్టేవాట్టిన సుందరేటికి మూడె కోర్సెనిక దించటము సాహసము. మద్దునుమారి ప్రోత్సహించినారు. కాని అందు హరిజనులు మహమ్మదీయులు స్త్రీలు లేరు. మువ్వురికి సంఖ్యపై గ్రామమున మీసభకు రచించిన రెండు వేల మంది ప్రజలు ఎచ్చటనుండి వచ్చి సభలో దూరినారు? కట్టా ణి దిగులుపడి సంఖ్యవేయలేదు. మీరు గోలకొండలో ప్రకటించినపుడు నిద్రలో యున్నారా? ఇవన్నియు విచారించితే మీఖాసు వల్లజేసి నేల పడేయరు? ముందు ప్రత్యక్షపరిశీలన అవసరము అని తెలుపుచు ముగించుచున్నాను. ఇప్పటికే వారు మీతో సెలగుకు కర్తలు అయినారు.

ఇట్లు
పట్వారి నారాయణ
జోగిపేట.

హిందూ స్త్రీల వారసత్వపు హక్కులు

మహాశయా!

శ్రీ కానీనాథరావు వైద్యగారిచే "హిందూ స్త్రీల వారసత్వపు హక్కులు" అనే బిల్లు శాసనసభా ప్రవేశయ్యాలా! వద్దా! అన్నదే హైదరాబాదులో విచారణ జరుగుతున్నదనియు, ఇప్పుడు ధర్మశాస్త్రము కత్తెంతవిరుద్ధముగ నున్నదనియు ధర్మాభిమానులందరు కలసి విజ్ఞాపనల ద్వారా ఈ బిల్లు శాసనసభాప్రవేశ మొనగరాదని గాకకాని శ్రీ ప్రధానామాత్యులను కోరవలయునని .... ప్రకటన. కల్యాణ పత్రిక ద్వారా సనాతన ధర్మ .... కార్యదర్శిగారు ప్రకటించియున్నారు. ఈ ... స్వయముగా గాని సాదరముగా గాని ... రచయిత చేసియున్నట్లు కోరిరి ... అట్టి విషయము లేదు. తెలుగున, శాసన ప్రసంగమున ... శబ్దించిన ప్రకటనకు గాదైనను ప్రతిపాదింప వలసిన శాసనము పత్రికలో ప్రకటించి తెలియుటకు విశదపరచుట అవసరమని తలచుచున్నాము.

(మాకున్న వివరాలు తెలియవు. వైద్యగారు హాజరుపరిచినన ప్రతిపంపలేదు. శాసనసభవారికి ... ఏడో ప్రకటన ... పత్రికలవారికి ... అనుకూలము. కొత్త ... ఉన్నారు. సం. ప. క.)

...గిత్యాల పాత పేటనీన,
నవస్ఫూర్తి బాలసంఘము

(క.వి.)

ఈ గ్రామములో పి. లక్ష్మీనారాయణ గుప్త విద్యార్థిగారి ప్రోత్సాహము చే విద్యార్థుల సభ కావింపబడెను. విద్యార్థులకు వడిలో చర్చసభల చేయించుటకు ఏర్పాటు లేనందున విద్యార్థులలో ధైర్యము ఉపన్యాసశక్తి కలుగుటకై స్వీయ నేర సంఘముస్థాపింపబడెను. దానికి శ్రీ హరి నారాయణసింగు గారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి. ఉపాధ్యక్షులు జి. బ్రహ్మయ్య గారు కార్యదర్శులు శ్రీ పి. లక్ష్మీనారాయణ. తిరుగుబుధవారం శ్రీ హరి నారాయణసింగు అధ్యక్షత క్రింద "బాల్యవివాహనిషేధము" చర్చజరిగెను. నచ్చట మొత్తము ౩౧ మంది సభ్యులుండిరి. అందులో విద్యార్థులు సభ్యులు కొందరు వ్యతిరిక్తముగను సుపన్యసించిరి. తదుపరి అధ్యక్షులవారు ముఖ్యాంశములను తెల్పి వారిని తమ అభిప్రాయమునుసరించునట్లు సరిచేసి నిశ్శబ్దాంతపరిశీలనమూలముగా బాల్యవివాహనిషేధము తేవలయునని. వితంతువివాహము ఉ గావింపవలయునని యు లభించి దానిపైన ప్రయోగింపుటకుగాను ఒప్పుకొనువారందరి సంతకములు తీసుకొనబడెను. మరల చం ౧౭ పై గురువారము రోజు "స్త్రీలకు విద్య నేర్పించవలెనా లేదా" దీనిపై ఉపన్యాసములు తదుపరి తీర్మానము శ్రీ హరినారాయణసింగు గారి అధ్యక్షత క్రింద జరుగగలదని సంఘమందు తెలిపిరి.

[ఈ సంస్థానియా తెలుగుపంతులఘ్యాన్నముగ మండపలెనో అంతలోఘ్యాన్నముగా ఉన్నది దానిని పూర్తిగా సంస్కరించవలసి వచ్చినది. సం-క]

మొలల వ్యాధికి ఉచిత చికిత్స

క్రిందివిలాసమునగల మకాములో అన్ని విధములైన మూలవ్యాధి (అర్శ) మొలలకు గాద రోజులు ఉచితచికిత్స చేసి గాన్పబడును. ఇట్టి ఉచితము గడవు 20-11-40 నుంచి 19-12-40 వరకు చేయబడును. గాన ఈ అవసరమును బోనాదక లాభమును పొందగలరు.

డాక్టర్ బి. డి. జైశ్వాల్,
ఎల్. ఎం. పి. ఎల్ ఐ. ఎం.
లక్ష్మీనారాయణ దేవాలయము వెనుక
శిల్పంగ్రాదారు సర్కిల్.

ఆంధ్రప్రదేశ సత్యాగ్రహి

సుప్రసిద్ధ ఆంధ్రప్రముఖులును, శాసనసభలో మెంబరులను వెళ్లినవారును అగుదేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు గారు నవంబరు ౨౫ వ తేది సోమవారము జిల్లా మేజిస్ట్రేటునకు తెల్పినతరవాత గుంటూరులో సత్యాగ్రహము ప్రారంభింతురు అని నిర్ధారణగ తెలియుచున్నది. పిమ్మట సత్యాగ్రహము చేయుటకు శాసనసభ్యులు, ఇతర ప్రముఖుల పేర్లు యిదివరకే నిర్ణయించియుంచి యుండినట్లును, ౨౪ వ తేది బందరులో రాష్ట్ర కాంగ్రెసు సంఘము వారి సమావేశములో తిరిగి అన్ని విషయములు చెప్పబడునని యు తెలియుచున్నది.

కాంగ్రెసు కార్యాలయస్థానం మార్పు

అఖిలభారత కాంగ్రెసు కార్యాలయము అలహాబాదునుండి సేవాగ్రామమునకు మార్చబడినది. కార్యాలయములో పని చేస్తున్న చాలమందిని తీసివేసిరి. పనిచేయుచున్న మిగతావారిలో కొందరు అలహాబాదులో నుందురు. కొందరు కార్యాలయములో మహాత్ముని చెంత నేయుందురు.

ఉత్కళనాయకులకు మహాత్ముని ఆహ్వానము

ఉత్కళ కాంగ్రెసు నాయకులైన బి. విశ్వనాథదాసు గారికిన్ని, పూర్వపు ఉత్కళ కాంగ్రెసు మంత్రులలో యిద్దరికిన్ని. ఉత్కళ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ వారికిన్ని గాంధిమహాత్ముడు డిసెంబరు ౭ వ తేదిన తనను కలుసుకొనవలసినదిగా ఆహ్వానము పంపిరి.

బొంబాయిలో సత్యాగ్రహం

బొంబాయిలో సత్యాగ్రహము చేయుటకు అంగీకరించిన సత్యాగ్రహుల పేర్లపట్టిక తయారయినది. రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షుడైన భూలాభాయి దేశాయి గారు బొంబాయికి ౨౦ వ తేదిన వచ్చెదరు. వారు వచ్చినపిమ్మట వ్యక్తి సత్యాగ్రహం ప్రారంభమగును.

మధ్యరాష్ట్ర హరిజననాయకుల సత్యాగ్రహము

మధ్యరాష్ట్రమందు డాక్టరు ఖారేగారిచే ఏర్పాటు చేయబడిన పిదునాల్గు మంత్రివర్గమందు ఒక మంత్రిగానుండిన హరిజననాయకుడు రామేశ్వర్ అగ్నిభోజ్ గారు నవంబరు ౧౫ వ తేదిన సాయంకాలము హరిజనవాడలో సత్యాగ్రహము చేయుటకు ముందుగా అరెస్టు చేయబడిరి.

నాయకుల అరెస్టుల అర్థం

బొంబాయిపట్టణమందు ప్రాంతోలో నవంబరు ౧౭ వ తేదినాటి సాయం కాలము ఒక బహిరంగ సభకు అధ్యక్షత వహించిన సేట్ జమ్నాలాలు బజాజి గారు పండిత జవహర్లాలు ముఖ్యగు ప్రసిద్ధ కాంగ్రెసు నాయకుల అరెస్టులచే బ్రిటిషు ప్రభుత్వముయొక్క ఆభిప్రాయము స్పష్టమైనది. ఇదే సభలో బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి యస్. కే. పటేలు గారు ఉపన్యసించుచు దేశమాతకు నామంతగా శాసనసభ్యులు సత్యాగ్రహము చేయుచున్నారని తెలిపిరి.

స్టేటుమెన్ పత్రిక సంపాదకుడు మహాత్ముని దర్శించుట

వర్ధాకు మహాత్ముని చూచుటకు "స్టేట్స్ మెన్" పత్రిక సంపాదకులైన ఆర్థరుమూరు గారు వచ్చిరి. నవంబరు ౧౮ వ తేది ఉదయం మూరు గారు కారులో సేవాగ్రామంవెళ్ళి మహాత్ముని దర్శించి సంభాషించిరి.

అవసరేర్పడని మంత్రులకై ఇంత్లకు అద్దెలిచ్చుట

రాష్ట్రపతినిధి గారు కేమ్బ్రిడ్జి పరిపాలక సంఘ సభ్యుల (అనగా ఇండియాప్రభుత్వ మంత్రుల) సంఖ్య హెచ్చుచేయగలచినందున, క్రొత్త సభ్యుల కొరకు క్రొత్తఢిల్లీలో, బాజ్గిళ్లు అద్దెకు తీసుకొన్నారయను ప్రశ్నకు సర్. రామస్వామి మొదలియారు గారు భారతశాసనసభయగు అసెంబ్లీలో సమాధానము చెప్పుచు సంవత్సరము రూ 3300, రూ ౨,౧౨౦యూ ౩౬౦౦౦ చొప్పున అద్దెలకు మూడుయిండ్లు తీసుకొన్నారనియు, అవి ఖాళీగా యున్నప్పటికిని, అద్దెలు చెల్లించుచున్నారనియు చెప్పిరి.

అసలు ప్రభుత్వవర్గంలో క్రొత్తసభ్యులను చేర్చుకొను విషయము వదులుకున్నారుగా, యిక మూడిండ్లను ఏమిచేయుదురని అడుగ, యేంచేస్తారో తరువాత చెప్పకొనవలసినదని జవాబిచ్చిరి.

బరారు యువరాజుగారు

వరంగల్ కార్యక్రమము

మట్వాడారోడ్డు ౪౫౦౦౦ అడుగుల పొడుపు డి యిటీవల నిర్మాణమై పూర్తి అయింది, దాని ప్రారంభోత్సవమును శ్రీ బరారుయువరాజాగారు గావించిరి జనులు చాలామంది ఆవేడుకను చూచుటకువచ్చిరి. ఆరోడ్డునకుగాను ౪ లక్షల ౫౦ వేలు వ్యయమయ్యెను.

ఆసందర్భంలో వరంగల్ ప్రజలపక్షాన ఒకసన్మానపత్రము శ్రీవారికి సమర్పింపబడెను ఈరోడ్డుపేర మొకరంజాహీరోడ్డుఅని పేరుపెట్టినారు. శ్రీవారు సన్మానపత్రానికి జవాబిచ్చిరి వరంగల్‌లో హిందూముసల్మానులలో సామరస్యము పూర్వమువలెలేకుండుటకై విచారము తెలిపిరి. తర్వాత శ్రీవారు మోటారులో వాహ్యాళికి వెళ్ళిరి.౩౦౦౦ మంది బడిపిల్లలువచ్చిన జనంలోనుండిరి_వారికి శ్రీవారు మిఠాయి పంచిపెట్టించెను, శ్రీవారికి బాటలో అచ్చటచ్చట పూలమాలలను ప్రజలుసమర్పించుకొనిరి.

సన్మానపత్రం

వరంగల్ మునిసిపాలిటీపక్షాన ఈక్రిందివిధమైన సన్మానపత్రము బరారుయువరాజును సమర్పించబడెను.

"శ్రీవారియిచ్చటికి వంచేసినందులకు మా ప్రభుభక్తిని ఆనందాన్ని వెల్లడించుకొనుచున్నాము. తామూ గతసంవత్సరం క్షామంసంభవించినప్పుడు బీదలకుసహాయంచేసినది మేమునాటువజాలము ఈ వరంగల్ జిల్లావైశాల్యము ౮౨౬౫ చదరపుమైళ్ళు జనసంఖ్య ౧౧ లక్షల ౧౮ వేల ౪౨౯ మంది, సర్కారీఆదాయం, ౬౫ లక్షల ౩౭౬౬ రూ మ-ఘు-వ-ప్రభువుగారికాలంలో మాకుకలిగిన అపారమైన మేళ్ళువర్ణనాతీతములు,గతమూడేండ్లలోమాత్రమే మాపన్నులలో ౬౭౫౫౫౦ రూపాయల మాఫీయున్ను కావింపబడెను.హైద్రాబాదుతర్వాత వరంగల్ జనసంఖ్యలో రెండవస్థానంవహించుచూఉన్నది. వరంగల్‌నగరంవైశాల్యం ౧౮ చదరపుమైళ్లు జనసంఖ్య ౬౫౧౬౬ మంది ౧౪౬౯౬ ఇండ్లున్నవి. నిన్నమొన్నటివరకు త్రాగు నీటి యిబ్బందియుండెను. బావులలో ఉప్పునీరు లభించుచుండెను. కలరావిశేషంగాఉండేది, మాప్రభువుగారు రాష్ట్రమునబయట కూడా అపారమైన సహాయంచేయుచున్నప్పుడు ప్రపంచంలో నానాప్రాంతాలకు సహాయమిచ్చుచుండే వరంగల్ మాత్రము అలాభాన్ని పొందకుండాఉంటుందా?

మానగరానికి తగినట్లు గా నీటివసతి ఏర్పాటు చేసినారు, దానికి ౧౭ లక్షలు ఖర్చైనవి. నీటి కాలువలకు ౪ లక్షలైనవి, ఇచ్చటికి ౭ మైళ్ళ దూరములో ధర్మసాగరం అనేచెరువుకలదు దానిని ౫౫ వేలు ఖర్చుపెట్టి మరమ్మతుచేసియిచ్చినారు. దానినుండియే నగరానికి నీటిసప్లయి జరుగుతుంది. హనుమకొండలోని నీటిరిజర్వాయరులో ౩ లక్షలగ్యాలనులనీరున్ను నిలువయుండగలదు. ఈ రెంటిలోనిదీరు ౧ లక్ష ౫౦ వేల మందికి సరిపోవుచున్నవి. నగరంలోఏర్పాటు చేసి వాటిద్వారా నీరుసప్లయిచేయుచున్నారు నగరంలో ౧౬ మైళ్ళపొడుపు మురికికాలువల నిర్మాణంచేయుచున్నారు,

ఇదేకాక మ.ఘు.వ. ప్రభువుగారి ఆజ్ఞచొప్పున హా॥ హై అఫ్జల్‌బిమాబానీకుర్శువద్ద ౩౪౦౦౦ రూ. ఖర్చుపెట్టి నీటివసతి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినది. ఈకారణాలనుబట్టి మా మునిసిపాలిటీ ఆదాయంలో ఏటేట ౧౪వేలరూ. ఆదాయంఎక్కువైంది. ఇప్పుడీనగరంలో విద్యుచ్ఛక్తి, టెలిఫోను, నీటివసతి, మంచిరోడ్లు, మున్నగునవి కలవు. కొన్ని సిమెంటురోడ్లున్నూకలవు ప్రతి దినం మట్వాడాకు పల్లెలనుండి ౫౦౦౦ బండ్లు వచ్చును. అందుచేత ౫లక్షల ౧౪వేలఖర్చుపెట్టి ఒకమార్కెటు నిర్మింపనున్నారు. శ్రీవారు దయచేసి సబీలెఉస్మానీ-ని నామకరణముచేయబడిన మానీటివసతి యొక్క ప్రారంభోత్సవము చేయుదురని ప్రార్థన.

ఇట్లు

వరంగల్ మునిసిపాలిటీ సభ్యులు

శ్రీ యువరాజా గారి జవాబు

పై సన్మానపత్రానికి శ్రీ బరారు యువరాజాగారిట్లు ప్రత్యుత్తర మిచ్చిరి:-

"మీ సన్మాన పత్రంలో మీరు శ్రీ మ.ఘు.వ. ప్రభువుగారియెడ భక్తివిశ్వాసాలు ప్రకటించినందులకు నాకు చాలాఆనందమైనది. ఈరాష్ట్రములో ఇంతవరకు ౬౦ తావులలో నీటివసతులను కల్పించినారు. ఇదియేగాక ఈ రేడింటిపైన ౬౫ లక్షల ౪౫ వేల పైకం వ్యయంచేయబడింది. ప్రతినగరంలోను ప్రతిపల్లెలోను మంచి నీటివసతి ఏర్పాటయ్యేవరకు మనము కృషిచేయవలసియుండును. మీజిల్లాలో యుద్ధసహాయానికిచేసే ప్రయత్నం చాలా ప్రశంసనీయం"

మటెవాడ సన్మానపత్రం

మటెవాడ ప్రజలపక్షాన వరంగల్ మునిసిపాలిటీవారు ఈక్రిందిసన్మానపత్రాన్ని శ్రీ బరారు యువరాజాగారికి సమర్పించిరి:-

మటెవాడ చాలాదిట్టమైన జనసంఖ్యకలది. మరియు మంచివ్యాపారస్థలం. ఇచ్చట పూర్వం ౧౪అడుగులకన్న వెడల్పులేని సందు ఉండెను. ఇప్పుడీసందును రెండడుగులవెడల్పుచేసి ౪౫౦౦ అడుగులపొడవున నిర్మించినారు. రెండుప్రక్కలలోను కాలిబాటలున్నవి. దీనినిర్మాణంవలన వ్యాపారసౌకర్యం చాలా కలిగింది. దీనిపేరు "మొకరంజాహీరోడ్డు"అని నామకరణంచేయుటకు శ్రీవారు సెలవిచ్చినారు. శ్రీవారియొక్కయు మఘువవారియొక్కయు అసఫ్‌జాహీవంశముయొక్కయు క్షేమసౌఖ్యం దీర్ఘాయుష్యం కోరుతున్నాము"

శ్రీవారి ప్రత్యుత్తరం

మీరుచూపిన రాజభక్తికి నేనుమెచ్చుకొన్నాను-మీనగరావసరం పూర్తిఅగుచుండుట నాకు ఆనందదాయకము. ఇచ్చట ఉభయమతస్థులలో మతద్వేషాలు పెరిగినవనివిని నాకుచాలావిచారం కలిగింది? మళ్ళీ ఉభయులు సమాధానపడుట చాల సంతృప్తి కలిగించింది

ఖిష్టం యువకులపై కేసు

[illegible]

ఖమ్మంలోని ... యువకుల ... ప్రకూలప్రచారము చేసిరని ... ప్రశ్నేసుపరిస్థితుల ... హైదరాబాదు ... వారికి విచారించి ... ప్రభుత్వముకొరకు ... నియమాలలో ౨౨ సూత్రముక్రింద వారిపై "ఫర్ధజూరుం" (నేరస్థాపన) కావింపబడినది_నిందితులను జమానతుపైన వదలిపెట్టుటకై మనవిపత్రమిచ్చుకొనిరి. కాని వదలుటకేకోర్టు నిరాకరించిరి.

బిరుసుగానున్న వెంట్రుకలను మృదువుగాచేయుడు

టాటావారి

లైమ్స్ అండ్ గ్లిసరిన్‌తో

టాటావారి మరికొన్ని కేశసౌందర్యోపకరణములుగలవు. అవిసువాసన నారికేళకేశతైలము, కొబ్బరినూనె షేమ్పూజై సాధకములు, టాటా బ్రిలియంటైన్. ప్రతిగొప్ప అంగడిలోను దొరకును.

ఎల్లప్పుడు దొరుకు స్థలము.

టామ్కో సేల్స్ డిపార్టుమెంటు
మహబూబ్ బిల్డింగ్ ఫత్తెమైదాన్,
హైదరాబాదు-దక్కన్,

A TATA PRODUCT

టాటావారి ఉత్పత్తి
ది టాటా ఆయిల్‌మిల్స్ కం॥ లి॥
బాంబేహౌస్, బ్రూస్‌స్ట్రీట్, బొంబాయి.
దయచేసి మీతలనూనె నమూనాలను ఉచితముగాపంపుడు. తపాలాఖర్చునిమిత్తము ఒక అణాబిళ్లను ఇందులోసహా పంపియున్నాను.
పేరు................
విలాసము................
కీ నెం:-G. P 10

మహాఘనతవహించినవిజాంసర్కారువారి

కత్తుల కర్మాగారము

ప్రకటన

ఒక క్రొత్త సర్కారు ఫ్యాక్టరీ స్థాపింపబడును. అందు పనిచేయుటకు చాలా మంది కమ్మరీలు, ఫిట్టర్లు, మెషీనుమీద పనిచేయు మనుష్యులు, కూలీలు, పిల్లవాండ్రు కొన్నిరోజులలో కావలసియుండును. కరంటుమీద ఘోర మెనులు, చాప్ర వాండ్లు ... పనిచేయును. ... దరఖాస్తులు ... ముచేసి ... ద్వారా, ... అందుబాటు రు సూచించుండుటకై ... పంపవలెను.

... చ. ...

స్త్రీల రహస్య వ్యాధి, కుసుమ

స్త్రీలమర్మావయము ఆనారోగ్యస్థితియందుండుటచే తెలుపుగాగాని పసురంగుగాగాని స్రావము వెలువడుచుండును.

కుసుమవ్యాధి రక్తమును, బలమును క్షీణింపజేసి, అనేకరకముల వ్యాధులకుదారితీసి, జీవితము దుఃఖమయముగా జేయును

పక్ ప్రైయూ

(పై ఉపయోగమునకు)

ఇది సులభమైనచికిత్స, కాని చాలాత్వరలో గుణమిచ్చి, స్రావములనాపి వివాహితజీవితమును సౌఖ్యకరమైనదిగా నొనర్చుటకు ఉపకరించును.

ఒక గొట్టము డ్రిలు చాలును

ఒకసీసా వెల రూ 2-8-0 వి. పి చార్జి 0-8 0 ప్రత్యేకము
నిరాకరింపబడిన నకలు పత్రికొరకు మా ఏజంట్లవద్ద కోరుడు.

డి. జె. షాఫ్ అండుకో,
సికింద్రాబాదు—హైదారాబాదు (దక్కన్)

ఊచితము! శరీర ఆరోగ్యమునకు, ఔషధములకు సంబంధించిన మా 44 పేజీల బొమ్మల క్యాటలాగును కోరినట్టి వారికి వ్రాసిన, ఇంగ్లీషులోనైనను, లేక తెలుగుభాషలోనైనను పంపబడును.

చైనీస్ మెడికల్ స్టోర్ (స్థాపితము 1930)

28 ఎపోలో స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి

బ్రాంచీలు:— అహమ్మదాబాదు, ఢిల్లీ- కలకత్తా

"చదువండయ్యా చదువండీ!" "చదివించితరులకు తెలుపండీ"

"వైదిక ధర్మ గ్రంథ మండలి"

"వెలసినదండోయి, వెలసిందీ!!! వై.
వేష్టఖర్చులను విడనాడండీ, వేగమె సభ్యులుగాచేరండీ!.
౬౪౦ పుటలకు, సంవత్సరచందా రు ౧-౪-౦ మాత్రమే,

వెలువడిన గ్రంథములు

౧.	వేదమే ఈశ్వరీయజ్ఞానము	వెల ౦-౩-౦	పోస్టుఖర్చు	౦-౧-౦
౨.	ఆర్యసమాజమన నేమి'	,, ౦-౬-౦	,,	౦-౨-౦
౩.	పంచమహాయజ్ఞ విధి	,, ౦-౩-౦	,,	౦-౧-౦
౪.	వైదికసంధ్యా రహస్యము	,, ౦-౩-౦	,,	౦-౧-౦

సూచన:—పై నాలుగు గ్రంథముల నొకేసారి కొనువారికి ఒకరూపాయి మనియార్డరు అంపిన తపాలాఖర్చు మేమే భరించి గ్రంథముల నంపగలము. ... ఇచ్చువారు పోస్టుఖర్చుసహా తపాలాబిళ్ళ ... ద్వారా పంపబడును.
మనియార్డరు పంపువారు తమ పూర్తిఅడ్రసును లేఖలో వ్రాయవలెను.

వలయువారు — ప్రత్తిప్రగడ వేంకటేశ్వరరావు
ప్రకాశకులు
౫౦౧ దేవీదీనుబాగు, సుల్తానుబజారు, హైదారాబాదు,దక్కన్

వెలువడినది

హైదరాబాదుస్టేటుడైరి 1941

... విషయములకును, ... ఉపయుక్తముగా ... అనుభవించుడు.

వెల ఒకరూపాయి (...) మాత్రమే.

శ్రీరామా బుక్ డిపో, సికింద్రాబాద్

దేవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికి సంబంధించిన మరియేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒకగొప్పఅద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండిఉన్న చెవుడైనను, నిశ్చయముగా పోవును. చెవిటివారు స్పష్టముగావిందురు. చెవుడుకొంచమైనను, ఎక్కువగానున్నను, పూర్తి చెవుడైనను, లోనిచెవుడైనను, జ్వరమువలనగాని నరముల బలహీనతవలనగాని, గాయమువలనగాని ముక్కు మరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును, చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగనుండును. ఈకావిధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు, ధర రు. ౪ పోస్టేజి అ. 9.

ఏజంట్లు:—సయ్యద్ అబ్దుల్ రజాక్ అంకుర్ మ.ఘు.వ. నిజాం కొత్వాలు.
చార్‌కమాన్—హైదరాబాదు (దక్కన్)

Aproducts of MAHAMBS REMEDIES LTD, P O Box954, Bombay

ఆర్యన్

దువ్వెనలు ... ఖరీదైనవి ... అడిగిన వెంటనే ...

మానుకోట

వరంగలు జిల్లా ఆంధ్రమహాసభ [illegible]

[ఔ-వి] ౧౯—౧౧—౪౦

నేను మానుకోట తాలూకా [illegible] కార్యనిర్వాహక సభ్యులను మరియు [illegible] కార్యనిర్వాహక సభ్యులకు శ్రీ ఆప్పి వెంకటరాజయ్యగారు, కొమిగిరి నారాయణరావు మరియు కొందరు సభ్యులును శ్రీ [illegible]పల్లి గోపాలరావు గారి గృహమందు సమావేశమై ఏ[illegible] [illegible] శముసకు స్థానిక్షయము పరిశీలనా సంస్థను స్థాపించిని [illegible] లో నే చేయబడునవియు, ఆనంతరము ఆహ్వాన సంఘసంస్థాపనము జరుగునవియు తీర్మానించిరి.

మరియు ఈ క్రిందివిధమున తీర్మానము చేయబడినది.

ప్రాథమిక సభ్యులను చేర్చుటకును, [illegible] ను వసూలు చేయుటకును, ఈ క్రిందివారు నియమింపబడియున్నారు. కావున స్థానికాంధ్రులు వారికి విరోధములేకుండ, సంఘమునకు బలము నొసంగెదరని నమ్ముచున్నాము. ౧ డాక్టరు గోపాలరావు గారు ౨ ఆప్పి వెంకటరాజయ్యగారు ౩ భువనగిరి నారాయణగుప్తగారు ౪ కొమిగిరి నారాయణరావు

"వరంగల్ జిల్లా ౭ ఆంధ్రజనమహాసభ ఈ సంవత్సరము మానుకోట తాలూకాలో చేయదలచిన [illegible] [illegible] జయప్రదముగ, పరిశీలనా సంఘము స్థలనిర్ణయము [illegible] సభోద్యమమునకై [illegible] [illegible] బాధ్యతనొక [illegible] ప్రాథమిక సభ్యులను చేర్చుటకును కార్యకర్తల [illegible] మరియు ఆహ్వాన సంఘమును [illegible] ఈ సభవారు తీర్మానించుచున్నారు."

గాలిపల్లి

గ్రామీణుల తహసీల్దారు నుండి ఆహ్వానము

గాలిపల్లి తాలూకా [illegible] జిల్లా కరీంనగరం లో చేరినది. ఇచ్చటికి ఈ తాలూకా తహసీల్దారు [illegible] వచ్చి [illegible] మొకాం పెట్టినారు. గాలిపల్లి పంతెదుపులం రెండు గ్రామములు తనిఖీ చేసినారు. ఊరులో కల్ల బాగుగానుండిన ఒకరెండు చేలను తనకి చేసుకొని రూపాయి పంట పండినదని వ్రాసుకొన్నారు. సుమారు ౧౦౦ [illegible] చేలలో రెండు [illegible] పంటకూడ పండలేదు. వాటిపంటనుగూర్చి వ్రాసుకోలేదు. [illegible] పైరులు ఎక్కడికైనా [illegible] తప్ప తక్కినవన్ని వివిధవ్యాధులకు గురియై నాలుగింట [illegible] పంటపండలేదు. ఏదో ఒక బాగుగా పండిన చేనుమాత్రము చూచి [illegible] పంటపండినదని వ్రాసుకొనెను. [illegible] బాగుగా పండినదికాని తక్కిన చేనులేవియు పండలేదనియు తక్కిన చేలను చూడవలసినదనియు రైతులు [illegible] వారిని [illegible] అంతట [illegible] తప్పును [illegible] తెలుస్తున్నది.

తహసీల్దారు నిరంకుశచర్య

ఈ గ్రామములో తహసీల్దారు మొకాం ఉండగనే ౧౦-౧౦-౧౯౪౦ వ. నాడు రాత్రి [illegible] గంటలు సమయమునకు గతిస్టేటు కాంగ్రెసు సత్యాగ్రహంలో పాల్గొనిన [illegible], దుర్గాప్రసాదు గారికి [illegible] నోటీసు ఇచ్చి తహసీల్దారు [illegible] [illegible] ఈ రాత్రిపూట [illegible] [illegible] [illegible] [illegible] దుర్గాప్రసాదు గారి చేయిపట్టి [illegible] అప్పుడు [illegible] విడిపించిరి. అప్పుడు [illegible] నోటికి వచ్చిన బూతులు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దుర్గాప్రసాదు గారిని [illegible] చేయుము. ఇతని ఏమైనా [illegible] అర్థించెను.

ఇట్లు
[illegible]

కంపోజిటర్లు కావలెను

తెనుగు ఇంగ్లీషు కంపోజు బాగా తెలిసినవారు ఇద్దరు మాకు కావలెను. వెంటనే మాకు వ్రాయండి

గోలకొండ పత్రికాలయము

దక్షిణాపథములో ప్రాచీనకళాశాలలు

డాక్టర్ ఏ. యస్. ఆల్టేకర్ గారు

డాక్టర్ ఆల్టేకర్ గారు 3 నవంబరునాటి హిందూపత్రికలో ఇట్లు వ్రాసినారు.

ఉత్తరహిందూస్థానములోని తక్షశిలా, నాలందా, విక్రమశిల కాశీలోని ప్రాచీనవిద్యాపీఠాలనుగురించి చాలామందికి తెలియును.

దక్షిణహిందూస్థానంలో దేవాలయములే విద్యాస్థానాలుగానుండెను. కొన్ని ప్రాచీనశాసనాల ఆధారంతో ఈక్రిందివిషయాలు తెలియవచ్చుచున్నవి. బిజాపూరుజిల్లాలో సాలట్గీ అనే గ్రామమున్నది. అచ్చట క్రీస్తుశకంలో మ్మిది పది శతాబ్దాలలో ప్రసిద్ధమైన కళాశాల యుండినది. "త్రయీపురుష" దేవాలయమున కనుబంధముగా పైకళాశాల నడుపబడుచుండెను. రాష్ట్రకులరాజైన తృతీయకృష్ణరాజుయొక్క మంత్రిచేత కళాశాలాభవనము కట్టించబడెను అచ్చట నొక శిలాశాసనమున్నది. దానినుండి యీక్రింది విషయాలు తెలియవచ్చుచున్నవి. ఆకళాశాల చాలా ప్రసిద్ధివహించియుండెను. నానారాష్ట్రాల నుండి విద్యార్థులువచ్చుచుండిరి. అచ్చట ౨౭ భోజనవసతిగృహాలు విద్యార్థులకొరకేర్పాటైయుండెను. (వాటిని మనప్రాచీనవాఙ్మయంలో శాత్రగృహాలనిరి. ఇప్పుడువాటిని ఆస్టల్ అందురు) రాత్రిపూట దీపాలఖర్చుకుమాత్రమే ౧౨ ఎకరాల ఇనాము కళాశాలకియ్యబడెను. విద్యాలంతయు ఉచితమే అంతేకాదు వసతిఉచితమే- భోజనంఉచితమే స్థానికప్రజలు తమంతకుతామే పన్నులవిధించుకొని పైకంవసూలుచేసుకొని యాకళాశాల కానందపూర్వకంగా యిచ్చేవారు. ఎవ్వరియింట్లో పెండ్లిఅయితే ఆయింటివారు మొదటికట్నంక్రింద ౫ రూ॥ లకు తక్కువ కాని విరాళము కళాశాలకిచ్చేవారు ఉపనయనం, చౌలంమున్నగు చిల్లరసంస్కారాలసమయాలలోకూడా చిన్నచిన్నచందాలు యిచ్చేవారు-

ఎన్నైరాంకళాశాల

దక్షిణార్కాటుజిల్లాలో ఎన్నైరాంఅనే గ్రామంలో ఒకసంస్కృతకళాశాలయుండింది దీనికి ౩౦౦ ఎకరాలభూమి ఇనాముగాయియ్యబడియుండెను, అచ్చటవానిఆదాయంతో ౩౪౦ మంది ఛాత్రులకు బ్రహ్మచారులకు ఉచితవిద్యా భోజనవసతిదానాలు చేయబడుచుండెను. అచ్చటి తరగతులలో ఈవిధంగా ఏర్పాటుండెను ఋగ్వేదం చదివేవారు ౭౫ యజుర్వేదపాఠకులు ౭౫, సామవేదపాఠకులు ౪౦, అథర్వవేదపాఠకులు ౧౦ తక్కినవారు వ్యాకరణ, న్యాయం, సాహిత్యంచదివేవారు. ఋగ్వేదానికి ౩ ఉపాధ్యాయులున్నూ, యజుర్వేదానికి నలుగురున్నూ తక్కినవాటికి ఒక్కొక్కరున్నూ ఉపాధ్యాయులుగా నియమించబడియుండిరి. మొత్తంపై ౩౪౦ మంది బాలురకు ౧౫ మంది పంతుళ్లుండిరి. ప్రతివిద్యార్థికి దినం నాలుగున్నరసేర్లవడ్లు దానితో వానిపొట్టకు సరిపోతుండెను. పైగా ఒక "కళంజు"బంగారు అనగా ౨ రూ విలువగలది యిచ్చుచుండిరి. మీమాంసం, వేదాంతంచదివేబాలురకు రెండంతలకుపైగా యిచ్చుచుండిరి- పిల్లల తిండిఖర్చుకుగాను ౩౪౦ ఎకరాలభూమి ప్రత్యేకింపబడియుండెను-

స్త్రీలపై మహాత్ముని ఆశ

"గాంధీమహాత్ముడు పురుషులపైకంటె స్త్రీలపై ఎక్కువఆశపెట్టుకొనియున్నాడు- వారిని నిరాశకలిగించవద్దు" అని సర్దారువల్లభభాయి పటేలు గారు గుజరాతీ స్త్రీలకిచ్చిన సందేశములో తెలిపినారు-

వల్లభభాయిపటేలుగారిని వారికుమార్తె మణి బేన్ కిన్నియు, వారికుమారుడు దయాభాయిగారును నవంబరు ౧౦ వ తేదిన జెయిలులో చూచిరి. పటేలుగారినిఅరెస్టుచేసినవాడే వారిశరీరము నందు వేడిహెచ్చినందువల్ల డాక్టరులు వారిని విశ్రాంతిగైకొనవలెనని కోరిరి అందుచే పటేలుగారు విశ్రాంతిగైకొనుచుండిరి.

తిరుముక్కూడాల్ కళాశాల

చెంగల్పట్టు జిల్లాలోని తిరుముక్కూడాల్ గ్రామములో వెంకటేశ పెరుమళ్లు దేవాలయముంకలదు. క్రీ-శ-౧౧ వ శతాబ్దంలోని అచ్చటిఒక శాసనాన్నిబట్టి యీక్రిందివిషయాలు తెలియవచ్చుచున్నవి- అచ్చటఒక కళాశాలయుండెను- దానికనుబంధముగా ఒకఛాత్రగృహము, ఒకవైద్యాలయమున్నూ ఉండెను- అచ్చట ౬౦ మంది విద్యార్థులు చదువుచుండిరి ఋగ్వేదాన్ని ౧౦ మంది యజుస్సు ౧౦ మంది వ్యాకరణం ఇరువది యితరులుసాహిత్యాన్ని చదువుచుండిరి ఈశాసనమే శివుడువానికి ప్రత్యక్షమైగరదినాలుసూత్ర ప్రకాశంకావించెనని స్థానికుల విశ్వాసం కాబట్టి వారుప్రత్యేకంగా వ్యాకరణ కళాశాలను స్థాపించి బోధయేర్పాటుచేసి దేవాలయమున కనుబంధము చేసినారు, దానికి ౪౦౨ ఎకరాల ఇనాం ఏర్పాటు చేసినారు అం ౪౫౦ మందివిద్యార్థులు చదువుచుండిరి.

మల్కాపురం కళాశాల

గుంటూరు జిల్లాలోమల్కాపురంఅనే గ్రామములో ఒకకళాశాల ఉండింది ౮ మంది ఆచార్యులుండి వేదం, వ్యాకరణం, సాహిత్యంతర్కము, ఆగమాలు నేర్పుచుండిరి ౧౫౦ మందివిద్యార్థులు చదువుచుండిరి. ఆచార్యులజీతంశిల్పులకిచ్చు కూలీ అంతకంటె రెండంతలజీతం,

ఇతర కళాశాలలు

క్రీ. శ. ౯౦౦ నుండి ౧౪౦౦ మధ్యలోదక్షిణ యిండియాలో యింకనుచాలప్రాంతాలలో కళాశాలలుండినవి. తంజాపూరులోని పన్నవాయిల్ అనుచోటున ౫౦౦మంది భోజనంఉచితవిద్యపొందుచుండిరి. చిత్తూరు జిల్లాలోని తల్గొండ అనుగ్రామములో ప్రాణేశ్వరాలయంలో ఒక కళాశాలయుండెను. వేదం వేదాంతం మీమాంసం కన్నడనేర్పబడుచుండెను. దార్వాడజిల్లాలోహుబ్బలి అనుస్థలంలోను చితల్దుర్గ జిల్లాలో జతిగరామేశ్వరంఅనుస్థలంలోను కళాశాలలుండినవి మైసూరులోని హాసన్ జిల్లాలో సర్వజ్ఞపురం అను గ్రామంలో నొక ప్రాచీన శాసనాన్నిబట్టి అచ్చటనొక కళాశాలయుండెననియు అదిఅగ్రహారంగాఉండెననియుఅందరున్నూ విమలలోనే కూర్చుని వేదగానంశాస్త్రచర్చ సకలానందములతో చేయుచుండిరని శాసనములో వ్రాయబడినది.

ఇండియాలో సర్కారీ బెంకులు కావలెనట!

డాక్టర్ ఖురేషీగారి యుపన్యాసము

ఉస్మానియా విద్యాపీఠము అర్థశాస్త్రశాఖకు ముఖ్యాచార్యులైన డాక్టర్ అన్వర్ ఇఖ్బాల్ ఖురేషిగారు ఇండియాలో సర్కారీబెంకులు స్థాపించవలెనని ౧౪నవంబరునాడు ఉపన్యాసమిచ్చిరి. నవాబ్ మెహిదీయార్జంగు బహద్దరు గారు అధ్యక్షతవహించిరి.

డాక్టర్ ఖురేషీగారు బెంకులు రెండువిధాలవిగానుండవలెననిన్నీ సాధారణముగ బెంకుశాఖయున్ను, బాకీలిచ్చుశాఖయున్ను యుండవలెననిన్నీ వ్యాపారస్థులకును వ్యవసాయకులకును పనికివచ్చునట్లుగా నుండవలెననిన్నీ, వ్యవసాయకులకు అప్పులు ఇండ్లు కట్టుకొనుట కప్పులిచ్చుపద్ధతి యుండవలెననిన్నీ ఉపన్యసించిరి. సర్కారీ బెంకులలో సివిల్ ఉద్యోగులందరు కూడననిన్నీ బెంకువిద్యను నేర్చుగనివారినెన్నటికిని అాను ఏర్పాటుచేయకూడదనిన్నీ యుపన్యసించిరి

(గమనిక-డాక్టరు ఖురేషీగారు "స్టేటు బెంకు ఆఫ్ ఇండియా"అను ఆంగ్లగ్రంథమును ప్రకటించినారు దానివిమర్శ లండన్‌లో ఎకనామిక్ జర్నల్ మార్చి ౧౯౪౦ నాటి పత్రికలో విమర్శింపబడినది. అందులో అభినందించినారు-

"ఖురేషిగారు ఇండియాలో స్టేటుబెంకు స్థాపించవలెనని వాదించినారు చదివి (ఇతర) అర్థశాస్త్రవేత్తలు కండ్లువలుముకొని ఆశ్చర్యముతో చూడగలరు. "దేశజనులు ఆదాయంలో మిగిలించుకొందామని కోరుతారే కాని వారి ఆదాయాన్ని ఎంతైనా జమా చేయించేవారే లేరు"అని ఖురేషీగారువ్రాసినారు. డాక్టరు

'సాధన' పత్రికా సంపాదకునికి కఠిన శిక్ష

ఆదోని ... నవంబరు ౧౫

సాధనపత్రికా సంపాదకుడు పల్లూరి రామాచార్యులు అనంతపురంజిల్లా కాంగ్రెసు ... కార్యదర్శి ... తేదిని ... ఇతనిని ఒక ... వారి ... దించి ...

రాజు మున్నగు ... భారతీయుల ... ౧౦౦ ... లోపల నేటి ... ఇటీవల నిర్బంధితులైన ... డాక్టరు ఖురేషీగారు సూచించుచున్నారు- సర్కారీ బెంకులు ... మాదిరి ... లేక ... వారు ... ఏ ... దేశము ... దరిద్ర భారతదేశములో ... ఆశించుచున్నారు ... సర్కారీబెంకు ... చేసిన ... (వ్రాసాం"

మీకు తామర కురుపులు గజ్జి గడ్డలు పగుళ్లు

మొదలైన వ్యాధులనుండి రక్షణ పొందవలయునంటే

జర్మెక్స్

అంటుచేరనివ్వని మంచిఆయింట్‌మెంటు ఉపయోగింపుడు

Germex

హైదరాబాదు రాష్ట్రమునకు ఏజంట్లు

జె. ఫాస్ట్ అండుకో

సికింద్రాబాదు

వివాహమునకు మంచి అవకాశము

ఇసామియ్యాబజారులోవున్న మాబట్టలదుకాణము సుల్తానుబజారులో దిల్‌షాద్ టాకీసు యెదురుగా ఆశ్వయుజ శు. ౧ రోజున తెరువబడినది.

మా వద్ద

పలువిధములయిన— సరుకులు

బనారసు కోయంబత్తూరు, కంచి, బెంగుళూరు ధర్మవరంపేట, పెద్దాపురం, రీగల్, పైఠన, ఖంబాయతు, మధుర, గద్వాల మొదలగు వివిధ రాష్ట్రములనుండి మంచిడిజైనుల చీరెలు, కోటింగు, షర్టింగు, జాకెట్లుకు అవసరమగు బట్టలు తెప్పించబడినవి, వెల చాలాసరసము!!

ఒకసారి వచ్చినచో మీకే తెలియగలదు.

నీలకంఠం నరసింలు - కెంచె రాజయ్య

బట్టలవర్తకులు, హైదరాబాదు-దక్కన్

ప్రాథమికస్వత్వములు

తగ్గింపుధర

కర్త: సురవరం ప్రతాపరెడ్డి బి ఏ. బి. ఎల్.

ఇదివరలో రెండుమాసాలలోనే పై గ్రంథంప్రతులు ౧౦౦౦అమ్ముడుపొయ్యెను, అప్పుడు ౫ అణాలకొకప్రతి అమ్మినారు.

ఇప్పుడు ప్రతి ఒక్కంటికి 3 అణాలు మాత్రమే వి. పి.గా 3 పుస్తకాలకు తక్కువ పంపబడవు ఒక్కటి కోరువారు బహుళ్యాయములతోర అణాల స్టాంపులు టప్పాటిక్కెట్లు పంపినగ్రంథంపంపబడును-

గోలకొండ పత్రికాలయం హైద్రాబాదు - దక్కన్

మీ సేవింగ్స్ కార్డు ఈనాడే తీసుకొనుడు

మీ డబ్బు నిలవవృద్ధిని కనిపెట్టిచూడుడు!

మీరు రు 10 ల సర్టిఫికెట్టు దానంతట అదే విలువలో పెరుగును. దానికి ఇన్‌కంటాక్సు లేదు.

కొన్న తరువాత		
మొదటి 2 ఏళ్లలో రు	10	0
3 సం॥ లో రు	10	5
4 సం॥ లో రు	10	10
5 సం॥ లో రు	10	15
6 సం॥ లో రు	11	8
7 సం॥ లో రు	11	18
8 సం॥ లో రు	12	2
9 సం॥ లో రు	12	7
10 సం॥ లో రు	12	12
11 సం॥ లో రు	13	9

ఇట్లు వృద్ధి అయిన మీ ధనమును మీరు పోస్టాఫీసు నుండి ఎప్పుడయినను పరే రొక్కముగా తీసుకొనవచ్చును.

మీకు దగ్గర ఉన్న పోస్టాఫీసుకుపోయి మీ డిఫెన్సు సేవింగ్సు కార్డు తీసుకొనుడు. ఇది ఉచితముగా ఇవ్వబడును. మీరు 4 అణాలు నిలవచేయగలిగినప్పుడంతయు, ఒక డిఫెన్సు సేవింగ్సు స్టాంపుకొని, మీ కార్డు మీద అంటించుడు. మీ కార్డు మీద 40 స్టాంపులు పూర్తికాగానే, ఏపోస్టాఫీసులో నయినా సరే, దానికి బదులుగా, మీకు రు. 10 ల డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్టు నిత్తురు.

డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు కొనుడు

భారతదేశపు భద్రమయిన పెట్టుబడి

GI TG 14

సంవత్సరము చందా
హాలీ సూమాలు
ఆరునెలలకు
3 మాసాలకు
బ్రిటిషిండియాలో
సం॥ చందా
౫-౪-౦-లారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions
Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | Hyderabad-Dn. | Monday 25 November 1940 | Number 56

గద్వాలలో వైభవం

దత్తస్వీకారోత్సవం

(స్వకీయ విలేఖరి.)

మాగద్వాలనగరం మూడు దినాలు కళకళలాడిపోయింది. సుమారొక నెలదినాలనుండి ఏర్పాట్లుచేయుచు వచ్చిరి. హైద్రాబాదునగరంనుండి సుమారు౩౦౦౦ రూ. విలువచేయుపళ్ళు జరీపనిగల శాలువలు సిద్ధంచేసినారు. ౨౦, ౨౧ నవంబరు తేదీలలో అతివైభవంగా దత్తస్వీకార మహోత్సవంజరిగింది.

సుమారు ౧౫ సంవత్సరముల క్రిందట గద్వాలమహారాజాగారు చనిపోయిరి, వారికి ఇద్దరు కుమార్తెలు. పుత్రసంతానములేదు. వారు చనిపోయినవెంటనే సంస్థానంకోర్టుఅధీనంలోకివచ్చెను. సంస్థానానికి పురుషసంతానంలేనందున సంస్థానంజప్తిలోకివచ్చునేమోయను భయోత్పాతంకలిగెను. అప్పటి కాలంలో ఆందోళనం బ్రిటిషిండియాలోనే విశేషంగా జరిగెను. తుదకు సంస్థానం అదృష్టంబాగుండింది. మ. ఘ. వ. నిజాంగారొక ఫర్మానునిచ్చిరి. శ్రీమతిమహారాణిగారి కుమార్తెల సంతానంలో పెద్దవాడు ౨౧ ఏండ్లవాడుఅయినవాడు అతనికి రాజ్యాధికారము యివ్వబడును అని. దైవకృపవలన శ్రీమతి మహారాణిగారి పెద్దకుమార్తె శ్రీదోమకొండరాజాగారికుమారులగు శ్రీ రాజాసోమేశ్వరరావు బహద్దరుగారికిచ్చివివాహముచేసిరి. ఆమెకిద్దరు కుమారులుకలిగినారు. అందుపెద్దవారిపేరు శ్రీరాజాకృష్ణరామ భూపాల్ బహద్దరుగారు. వారికిప్పుడు ౧౭ఏండ్లునిండి ౧౮వ ఏడుప్రారంభమైంది. రెండుమాసాలక్రిందటసంస్థానంవారిప్రయత్న ఫలితంగా ఈకుమారరాజాగారినిదత్తుతీసుకొనుటకై మ.ఘ. వ. నిజాం గారిఅంగీకారముదొరికెను. ఆఫర్మానుననుసరించియే ఇప్పుడు దత్తస్వీకార మహోత్సవంగద్వాలలో జరిగినది.

ఈమహోత్సవానికి హైద్రాబాదునగరంనుండి గొప్పగొప్పవారు వేంచేసిమాగద్వాలను పావనంచేసినారు. రైలుడబ్బాలు రెండు సెకెండుతరగతి, ౧ మొదటితరగతి ౧ మూడవతరగతి రిజర్వుచేయించినారు శ్రీరాజా బహద్దరు వెంకటరామారెడ్డిగారున్ను వారికుమారులిద్దరున్ను శ్రీ వెంకటరంగారెడ్డిగారున్ను శ్రీ వెంకటలక్ష్మారెడ్డిగారును, ఈ యిరువురిభార్యలును, శ్రీమాన్ షాటిహనుమంతరావుగారును వారిభార్యయు, శ్రీషల్లెంనల సీతారామరావుగారును వారిభార్యయు, శ్రీఓబల్ రెడ్డి పదరమీజ్ గారును వారిభార్యయు, వాదేమతాలూక్దారుగారును (వీరుకొన్ని మాసాల క్రిందటనే గద్వాలతాలూక్దారీపదవినుండి నాందేడుకు వెళ్లిరి) బాలికల ఉన్నత పాఠశాల నుండి కొందరు బాలికలును యువతీమండలిపక్షాన మరికొందరు స్త్రీలును వచ్చిరి ఇంకనుచాలమంది వచ్చిరికాని వారిపేరులునాకు తెలియరాదయ్యెను. శ్రీమాన్ అరవముదుఅయ్యంగారు ఆవర్జుల్ గారు రెడినాలు కుమందే విజయంచేసి యుండిరి. కార్తీకమాసం పౌర్ణమీ పాడ్యమీతిథులలో బ్రాహ్మణపండితులకు సంభావనలివ్వేవారుకనుక బ్రాహ్మణులుకూడఆశ్లేనిలిచిపోయిరి ఈమహోత్సవములో పాల్గొన్నారు. యితరసంస్థానాలకు ఆహ్వానాలు పంపియుండిరి, ఆసంస్థానాలప్రతినిధులును, కార్యనిర్వాహకులువిచ్చేసియుండిరి, గద్వాల సంస్థానంలోని పల్లెలలోని జనులువేడుకలు చూచుటకుగాను వేలకొలదిమంది గద్వాల పట్నంలో నిండిపోయియుండిరి. పట్నమంతయు పచ్చని తోరణములతోను జండాలతోను రంగురంగు కాగితాలతోను అలంకృతమై యుండెను. స్కూల్లు విద్యార్థులు చాలశ్రద్ధతీసుకొనిపనిచేసిరి. నజ్రజమీయతువారును ఊరేగింపులుచేయుచుండిరి. మంగళవాయిద్యాలుచాలా తెప్పింపబడి యుండెను. దత్తస్వీకారమహోత్సవం ఈవిధంగాజరిగెను.

౨౦-౧౧-౪౦ ప్రొద్దున నే మంగళ స్వస్తివాచనములు మంగళస్నానములుజరిగెను. ౧౧గంటల కుదత్తస్వీకార మహోత్సవారంభ మయ్యెను, ౧౨గంటలకుసింహాసనారోహణముజరిగెను. ఈరెండును వైదికమంత్రాలతో శుద్ధసనాతన పద్ధతిపై బ్రాహ్మణులమంత్రాల మహాఘోషలతోనుమంగళవాయిద్యములతోను జరిగెను. యువరాజాగారు (దత్తస్వీకారముపొందిన కుమారరాజాగారు) జార్జిసార్వభౌములకును, మ ఘ.వ నిజాంప్రభువుగారికిని ఆరోగ్యాదులు కోరుచు ఒక చిన్న ఉపన్యాసమును చదివిరి ఆటుతర్వాత హైద్రాబాదు ఆంధ్రయువతీమండలిపక్షాన అభినందపద్యాలుచదువబడెను. వివిధకవులు పండితులుతమతమ అభినందనాలు వినిపించిరి, దర్బారుచాలవినోదకరముగా ఆనందదాయకముగానుండెను. మధ్యాహ్నము ౧ గంట సమీపకాలమందు విందుజరిగెను. సాయంకాలము నగరంలో ఊరేగింపు జరిగెను. యువరాజాగారిని మహావైభవంతో ఊరేగింపు చేసిరి. మరల ౯గంటలకు విందుజరిగెను. ఈ రెండు విందులును రాజమహారాజ భోజనాలతో కూడియుండెను. పంచభక్ష్య పరమాన్నములు ... ద్రసోపేతంగా, ఫలయుక్తంగా, దధిశర్కరయుతంగా యుండెను రాత్రిసంగీతసభ జరిగెను.

మరుదినము ౨౧-౧౧ ప్రొద్దుననే సైనికుల పరేడ్ జరిగెను. ఆటుతర్వాత మరల దర్బారు జరిగెను. మధ్యాహ్నము యథాపూర్వకంగా విందుజరిగెను. సాయంకాలము ఆటలు వేడుకలు జరిగెను. ౫ గంటలకాలమందు మిత్రభోజనపు విందు (ఎట్ హోం) జరిగెను. తర్వాత జలూసు వెళ్లెను. మరల రాత్రి ౯గంటలకు విందున్ను సంగీతసభయున్ను జరిగెను.

మరునాడు శుక్రవారంనాడు కొందరుప్రముఖులు వెళ్లిపోయిరి. కాని శ్రీమంతు మహారాణీగారుచాలమంది ముఖ్యులను ఆనాడు వెళ్లనీయలేదు. శనివారంనాడు హైద్రాబాదునగరప్రముఖులందరును వెళ్లిపోయిరి. ఈవిధంగా గద్వాలలో మహావైభవోత్సవం జరిగెను.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

(సుల్తానుబజారు, హైదరాబాదు) ౨-౨-౧౧-౪౦,

భువన విజయ సప్తాహము

ఆంధ్రసామ్రాజ్యము నఖండవైభవముతో నేలి యాంధ్రసారస్వతమునకు సాధనసేవజేసిన శ్రీకృష్ణదేవరాయలవర్ధంతి ప్రతిసంవత్సరము మానిలయమున పుష్యమాసములో జరుగుచున్నది. ఈసంవత్సరము కూడయథాపూర్వముగ జరుగును. ఆవర్ధంతిసందర్భమున ఆయాంధ్రభోజుడుతీన "భువనవిజయవిద్యాపరిషత్" ద్వారమున గావించిన సారస్వతసేవను సమగ్రముగ సింహావలోకనముజేయసంకల్పించితిమి నిరుడుఈనిలయమునజరిగినపోతనవర్ధంతి సారస్వత సప్తాహముమూలన ప్రజాసామాన్యమునకు గల్గినసాహిత్యప్రబోధము, ఉత్సాహమునుగుర్తించిన పలువురాంధ్రప్రముఖులప్రోత్సాహమే యీసంవత్సరమునూన వైవర్ధంతిసందర్భమున "భువనవిజయసప్తాహము" పేరనొక సారస్వతవారముజరుపుటకు మమ్ముపురికొల్పినది. ఆసప్తాహమున రాయలయాస్థానమున "అష్టదిగ్గజము"లని ప్రసిద్ధినొందిన మహాకవులకవితాప్రశస్తులనుగూర్చిన చర్చలతోబాటు ఇతర వైజ్ఞానిక విషయములుగూడ ఈక్రిందికార్యక్రమమున సూచింపబడినట్లు సింహావలోకనముజేయుబడును. సంపూర్ణమైన కార్యక్రమమును ముందు అందజేయబడును.

ఇట్టిపవిత్రోద్యమము ద్రవ్యసాధ్యముకావున ఆంధ్రమహాజనులెల్లరుచేదోడై దీనిని విజయవంతముచేయుటకు బాధ్యతవహింపవలసియున్నది. ఇందులకుగానుఏర్పడిన ఆహ్వానసంఘమునసభ్యులగువారు ఒకరూపాయికి తక్కువ గాని విరాళమియ్యవలసియుండును. యావదాంధ్రదేశమునకు ప్రప్రథమమునజరుగు నీభువనవిజయసప్తాహము యొక్క వైశిష్ట్యమునుగుర్తించి సోదరాంధ్రులిందు పాల్గొందురని నమ్ముచున్నాము.

కార్యక్రమము

౧- దినము	౪- దినము
౧ శ్రీకృష్ణదేవరాయలు	౧. రామరాజ భూషణుడు
౨. గానసభ	౨. విజయనగర సామ్రాజ్యము
౨- దినము	౫- దినము
౧ పెద్దనార్యుడు	౧. పింగళి సూరనార్యుడు
౨ మాదయ్యగారి మల్లనకవి	౨. రాయల రాజ్యాంగము
౩. రాయలనాటి సాంఘిక జీవితము	౬- దినము
	౧. ధూర్జటికవి
	౨. ఆధునిక యుద్ధతంత్రము
౩. దినము	౭- దినము
౧. నందితిమ్మకవి	౧. రామకృష్ణకవి
౨ అయ్యల రాజారామభద్రుడు	౨. శుకసప్తతిశాస్త్రము
౩. నిర్మాణవాస్తు శాస్త్రము	౩. భరతనాట్యము

రా. సత్యనారాయణ,
గౌ. కార్యదర్శి.

మధ్య యూరపీయ దేశాల మహాసభ

వియన్నాలో రాబోవు కొద్దిరోజులలో మధ్య యూరపీయదేశాల ప్రతినిధుల సమావేశమై యూరపులో నూతనవ్యవస్థనుగూర్చి ఆలోచించనున్నారనియు, జర్మని ఇటలీ, రుమేనియా, హంగరి బల్గేరియా, యుగోస్లావియాల ప్రభుత్వముల ప్రతినిధులు పాల్గొనవచ్చుననియు నవంబరు ౧౫వ తేదిన ఒకవార్త వచ్చియుండెను కాని అసభ యీతేదికు సమావేశమైనట్లు కానరాదు.

హిట్లరుతో సంభాషణలు

ఇటలీ న్యాయశాఖమంత్రి కౌంటుగ్రాండిగారు హిట్లరును చూచిమాటాడుటకై జర్మనీకిపోయియున్నారు

హిట్లరు నవంబరు ౨౨వతేదిన రుమేనియాప్రధానియగు జనరల్ ఆన్టోనెస్కోగారితోను, విదేశాంగమంత్రియగు ప్రిన్స్‌స్టర్‌జాగారితోను సంభాషించెను. ఏమిమాట్లాడిరో తెలియదు.

జర్మనీఆక్రమణలోనున్న ఫ్రాన్సుకు ఫ్రెంచి ప్రభుత్వపు దూతయగు డీబ్రినాన్ గారితోకలిసి లవల్ గారు నవంబరు ౨౨వతేదికి ప్యారిసుచేరిరి.

జర్మనీ, ఇటలీ, జపానుల ఒడంబడిక

జర్మనీ, ఇటలీ, జపానులు ౧౯౪౦ సెప్టంబరు ౨౭వతేదిన కుదుర్చుకొనినట్టి ఒడంబడికపై నవంబరు ౨౦వతేదిన హంగరీవారున్ను సంతకముజేసినారు. హంగరీపక్షాన విదేశాంగమంత్రి కౌంట్ జాకీగారున, జర్మనీపక్షాన రిబ్బెన్‌ట్రాప్, ఇటలీపక్షాన సియానో, జపానుపక్షాన బర్లినులో జపానురాయబారియైన కురుసుగారును వియన్నానగరంలో సంతకాలుచేసినారు. ఈసంతకములుజరిగినతర్వాత రిబ్బెన్‌ట్రాప్ గారు బ్రాడ్ కాస్టు ఉపన్యాసముచేయుచు శాంతిఆనతికాలములో స్థాపనఆగుటకుహంగరీచేరుటఆవశ్యకమనిచెప్పినారు.

అమెరికాలో జర్మనుల కుట్రలు

ఈసారివచ్చిన వార్తలలో మరియొకముఖ్యవిశేషము అమెరికాలో శత్రువులకుట్రలనుగురించి విచారించుటకై మార్టిన్ డైస్ గారి అధ్యక్షతలో నియుక్తమైనట్టి, అమెరికాశాసనసభయొక్క కాంగ్రెసులోనికొందరుసభ్యులతో కూడినఉపసంఘముతారి నివేదికప్రకటన. ఆదినవంబరు ౨౧వ తేదిన ప్రకటితమైనది. జర్మనుప్రభుత్వమువారు తమముప్రచారమువల్లను, సేనలలో కుట్రలవల్లనుమాత్రమేగాక, తమపక్ష ప్రచారకులను అన్నివ్యాపారసంస్థలలోను స్థిరముగా పాతుకొనిపోవునట్లుచేయుటవల్లను అమెరికాను జర్మనుపాలనవిధానము క్రిందికి చేర్చుటకు కుట్రచేసినట్లు—నవంబరు తేదిలో తెలుపబడినది.

విజ్ఞానం

రామయ్య: నమస్కారాలుస్వామీ.
వెంకటరావు: నమస్కారాలు అయ్యగారు.
బ్రహ్మయ్యశాస్త్రి: సామ్రాజ్యమస్తు. ఏమిటోయ్ ఏమిటి మహారాజా? యుద్ధం ఎంతవరకు వచ్చింది?
రామయ్య: అవునుపంతులు, ఎవరిదిపైచెయ్యో?
వెంకటరావు: ఇంకాఏంచెప్పటట్టులేదు.
రామయ్య: దినంవార్తాపత్రికలుచదువుతారుకాని మాకేమిచెప్పరు. మేంచదువుకుందామంటే తెలియదు అది గాక మొందటినుంచి పత్రికలు చదువకపోతిమి ఇప్పుడు చదువుతే తెలిసేటందుకు.
వెంకటరావు: ఇవాళ్లకేవు.........
బ్రహ్మయ్యశాస్త్రి:అసలుయుద్ధమెందుకువచ్చిందలయింది. "యుద్ధవాదము లో పంచేమున్నది?"
రంగారావు:"లీగుఆఫ్ నేషన్సు పరీక్ష" అయినట్టుందే! ఈ"సమిష్టిక్షేమవిధాన" మేమిటో!... ముఖ్యంగా "శాంత్యకసితో"ఇంతకొచ్చింది.
బ్రహ్మయ్యశాస్త్రి:ఎంతయినాఆఖరుకుమహారాజా యతోధర్మస్తతో జయఃఅన్నట్టు బ్రిటిషువారికే జయంతప్పదు ...
రామయ్య:మీరచెప్పేదొక్కటి తెలియదు, ఎవ్వరు చెప్పరు.
వెంకటరావు: తెలుసుకోవాలంటే ఒక పనిచేయి అందరికి అర్థమయ్యేటట్టుసులభంగా రాసినఒకపుస్తకం.
రంగారావు,Boringగాఉంటుందేమో?
వెంకటరావు: లేదు లేదు, చాలా రసవంతంగ ఉంటుంది ....రూ౦-౫-౦ టిక్కెట్లు "ఆంధ్రకేసరిగ్రంథమాల ౧౨౫౦ సుల్తాన్ బజారు హైద్రాబాదు"కు పంపిస్తే పుస్తకం వి. పి. ఖర్చు లేకుండా మీ యింటికి వస్తుంది. కావలిస్తే వి.పి.గూడ తీసుకో, పుస్తకంచదివితే మీరు నాల్గుసార్లు చదువుతావు బాగ బోధపడుతుంది. ఆ పుస్తకం రెండోభాగం గూడ తయారయింది. అదిగూడ కొంటివా నీ అన్నిసంగతులు తెలుస్తాయి—
బ్రహ్మయ్యశాస్త్రి: "వ్యూహాలంo"ఏట్లున్నదో? "పోరెండుయుద్ధమే ఉంటుందా?
రంగారావు: "పరికాలపుయుద్ధం (ఫ్రాన్సు పతనం)"గూడా ఉన్నాదండి!
బ్రహ్మయ్యశాస్త్రి: అయితే నేనూ ఒకపుస్తకం కొంటు.
వెంకటరావు త్వరపడండి ఆపుస్తకాలు దొరకవు, చిటికెలమీద అమ్ముడుపోతయి.
రామయ్య. పుస్తకంపేరేమో అంటిరయ్యా?
వెంకటరావు: 'రెండో ప్రపంచ యుద్ధమా?'

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A B.L.,